


Truth of News

# సూర్య వాస్తవం

RNI NO : APTEL/25/A0239

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

సంపుటి: 01 | చిత్తూరు | సంపుటి: 01 - సంచిక : 19 | శుక్రవారం 13 జూన్ 2025 | పేజీలు : 08 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

## మెగా డీఎస్సీపై స్టేకి
# సుప్రీం కోర్టు నిరాకరణ

- హైకోర్టుకు వెళ్లాలని పిటిషనర్‌కు సూచన
- పరీక్షల విధానంలో లోపాన్ని ఎత్తి చూపిన పిటిషనర్

**న్యూఢిల్లీ - సూర్య వాస్తవం, జూన్ 12:**



రాష్ట్రంలో మెగా డిఎస్‌సి పరీక్షల నిలిపివేతకు సుప్రీం కోర్టు నిరాకరించింది. ఇప్పటికే ప్రారంభమైన ఉపాధ్యాయ నియామక ప్రక్రియ కోసం ఉద్దేశించిన మెగా డిఎస్‌సి పరీక్షలపై స్టే ఇవ్వాలంటూ దాఖలైన పిటిషన్‌పై విచారణకు అత్యున్నత న్యాయస్థానం విముఖత చూపించింది. ఈ కేసులో రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించాలని పిటిషనర్‌కు ధర్మాసనం సూచించింది. జూన్ 16 నుంచి హైకోర్టు పున ప్రారంభమైన తరువాత అక్కడే పిటిషన్ దాఖలు చేయాలని సుప్రీంకోర్టు తెలిపింది. మెగా డిఎస్‌సి ఇప్పటికే ప్రారంభమైనందున వాటిని నిలిపివేయలేమని జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ మన్మోహన్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం స్పష్టం చేసింది.

పరీక్షలు ప్రారంభమయ్యాయని, కోర్టులు అలాంటి కేసులపై ఎటువంటి స్టే ఇవ్వకూడదని జస్టిస్ మన్మోహన్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్‌వి రాజు వాదనల్లో మెగా డిఎస్‌సి పరీక్షకు లక్షలాది మంది ఆశావాహులు ఇప్పటికే హాజరయ్యారని, పరీక్షలు జరుగుతున్నాయని, ఈ దశలో వీటిని నిలిపివేస్తే చాలా మందికి అన్యాయం చేసినట్లు అవుతుందని, వారి ప్రాథమిక హక్కులను హరించినట్లు అవుందని అన్నారు. రాష్ట్ర హైకోర్టును పిటిషనర్ ఎందుకు ఆశ్రయించలేదని జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా ప్రశ్నించగా.. ఎపి హైకోర్టుకు సెలవులు ఉన్నాయని, అందుకే అదనపు పత్రాలతో

## కూలిన ఎయిర్ ఇండియా విమానం...
# 242 మందికి పైగా మృతి

- అహ్మదాబాద్‌లో బయిలుదేరిన 5 నిమిషాలకే ప్రమాదం
- లండన్‌కు బయల్దేరుతుండగా టేకాఫ్‌లో అవాంతరం
- చెట్టును ఢీకొని కూలినట్లు ప్రాథమిక సమాచారం
- విమానంలో 242 మందికి పైగా ప్రయాణికులు
- మేఘాని నగర్ ఘోడాసర్ క్యాంప్ ప్రాంతంలో దుర్ఘటన



**గుజరాత్ - సూర్య వాస్తవం, జూన్ 12:**

గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ నగరంలో గురువారం ఒక పెను విమాన ప్రమాదం చోటుచేసుకుంది. ఎయిరిండియాకు చెందిన విమానం టేకాఫ్ అవుతున్న సమయంలో అదుపుతప్పి కూలిపోయినట్లు ప్రాథమిక సమాచారం అందుతోంది. ఈ ఘటన స్థానిక మేఘాని నగర్ పరిధిలోని ఘోడాసర్ క్యాంప్ ప్రాంతంలో జరిగినట్లు అధికారులు తెలిపారు. ప్రమాద సమయంలో విమానంలో 242 మందికి పైగా ప్రయాణికులు ఉన్నట్లు తెలిసింది. అహ్మదాబాద్ విమానాశ్రయం నుంచి లండన్‌కు బయల్దేరేందుకు సిద్ధమైన ఎయిరిండియా విమానం టేకాఫ్ ప్రక్రియలో ఉండగా ఈ దుర్ఘటన సంభవించింది. విమానం రన్‌వే పైనుంచి గాల్లోకి లేచే క్రమంలో సమీపంలోని చెట్టును బలంగా

- మిగతా 2లో..

## ఏడాదిలో విధ్వంసం నుంచి
# వికాసం వైపు ప్రయాణం

- మోదీ, చంద్రబాబు నాయకత్వంలో ఏపీలో డబుల్ ఇంజన్ సర్కార్ ఉందన్న మంత్రి లోకేశ్
- గడచిన పదేళ్లలో రాని పెట్టుబడులు ఏడాదిలో తీసుకువచ్చామని వ్యాఖ్య
- దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా పెన్షన్లు ఇస్తున్నామన్న మంత్రి
- బాబు సూపర్ సిక్స్ లో 'తల్లికి వందనం' హామీ నిలబెట్టుకున్నామని వెల్లడి
- సంక్షేమం, అభివృద్ధి అనేది కూటమి ప్రభుత్వానికి జోడెద్దుల బండి అన్న లోకేశ్
- ప్రజల ఆశలు నెరవేర్చే బాధ్యత తమపై ఉందని వ్యాఖ్య
- కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై మంత్రి నారా లోకేశ్ విలేకరుల సమావేశం



**అమరావతి- సూర్య వాస్తవం, జూన్ 12:**

సంక్షేమం, అభివృద్ధి అనేది కూటమి ప్రభుత్వానికి జోడెద్దుల బండి అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. కూటమి పాలన ఏడాది పూర్తిచేసుకున్న సందర్భంగా ఉండవల్లి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ... ప్రజలు, ప్రజాస్వామ్యం గెలిచి ప్రజాపాలన ఏర్పడి ఏడాది పూర్తిచేసుకుంటున్నాం. సుపరిపాలనలో తొలి అడుగు పడింది. విధ్వంస పాలన నుంచి ఏకంగా వికాసం వైపు మన ప్రభుత్వం ప్రయాణం ప్రారంభించింది. కేంద్రంలో ప్రధానమంత్రి

- మిగతా 2లో..

## సుపరిపాలనలో
# మొదటి అడుగు

- 67.27 లక్షల మంది విద్యార్థులకు 'తల్లికి వందనం' పథకం అమలు
- ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నామన్న సీఎం చంద్రబాబు
- గత ప్రభుత్వం కన్నా 24.65 లక్షల మంది విద్యార్థులకు అదనంగా లబ్ధి
- పథకం కోసం రూ.10,091 కోట్లు, పాఠశాలల అభివృద్ధికి రూ.1,346 కోట్లు కేటాయింపు

**అమరావతి- సూర్య వాస్తవం, జూన్ 12:**




ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీకి అనుగుణంగా సుపరిపాలనలో తొలి అడుగు వేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. నేటి నుంచి తల్లికి వందనం పథకాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. ఒక కుటుంబంలో ఎంతమంది పిల్లలున్నా అందరికీ 'తల్లికి వందనం' పథకం ఇస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి గురువారంతో ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ హామీని నెరవేరుస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉండవల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ, సూపర్ సిక్స్ హామీల్లో ఇది ఒక కీలకమైన పథకమని పేర్కొన్నారు.

***67 లక్షల మంది పిల్లలకు లబ్ధి***

'తల్లికి వందనం' పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 67.27 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుందని, ఇందుకోసం మొత్తం రూ.10,091 కోట్లు ఖర్చు చేస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు. ఈ నిధుల్లో రూ.1,346 కోట్లను పాఠశాలల అభివృద్ధికి వినియోగించ నున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలోని అమ్మఒడి పథకంతో పోల్చినప్పుడు, తమ ప్రభుత్వం అందిస్తున్న 'తల్లికి వందనం' పథకం ద్వారా

- మిగతా 2లో..



## గుజరాత్ విమాన ప్రమాదంపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి

- అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశం

2లో



## గుజరాత్ సీఎంకు అమిత్ షా ఫోన్

- అహ్మదాబాద్ లో కుప్పకూలిన ఎయిరిండియా విమానం
- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన అమిత్ షా

2లో




## విమాన ప్రమాదంపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

- ప్రయాణికులు, సిబ్బంది, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి

2లో

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

## విమాన ప్రమాదం
# తీవ్ర దిగ్భ్రాంతికరం

- లండన్ వెళుతున్న విమానం కూలిపోవడం ఊహించలేమని పవన్ కల్యాణ్ వ్యాఖ్య
- 242 మందితో వెళుతున్న విమానం టేకాఫ్ అయ్యాక ప్రమాదం
- వైద్య కళాశాల వసతి భవనాలపై కూలడం మహా విషాదం
- మృతుల కుటుంబాలకు దేశం బాసటగా నిలవాలని పిలుపు



4లో

## విమానం కూలిపోయిందన్న వార్త విని షాక్‌కు గురయ్యాను

- అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై మంత్రి నారా లోకేశ్ తీవ్ర దిగ్భ్రాంతి
- టేకాఫ్ అయిన కొద్దిసేపటికే విమానం కూలిపోవడంపై తీవ్ర విచారం
- బాధిత కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపిన లోకేశ్
- సత్వర సహాయక చర్యలు, సమగ్ర దర్యాప్తు జరపాలని అధికారులకు విజ్ఞప్తి



2లో

# సుపరిపాలనలో మొదటి అడుగు...

(మొదటిపేజీ తరువాయి)
ఎక్కువ మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుతుందని చంద్రబాబు స్పష్టం చేశారు.

"గత ప్రభుత్వం కేవలం 42,61,965 మంది విద్యార్థులకే అమ్మఒడి పథకం అందించింది. మా ప్రభుత్వం 67,27,164 మంది విద్యార్థులకు ఈ పథకాన్ని వర్తింపజేస్తోంది. అంటే, గత ప్రభుత్వం కంటే 24,65,199 మంది విద్యార్థులకు అదనంగా సాయం అందిస్తున్నాం. వారు రూ.5,540 కోట్లు ఇస్తే, మేం రూ.8,745 కోట్లను నేరుగా తల్లుల ఖాతాల్లో జమ చేస్తున్నాం. వారికంటే రూ.3,205 కోట్లు అదనంగా కేటాయిస్తున్నాం" అని ముఖ్యమంత్రి వివరించారు.

**1వ తరగతి నుంచి ఇంటర్ వరకు..!**

ఒకటో తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులను కూడా ఈ పథకం కింద పరిగణనలోకి తీసుకున్నామని, పాఠశాలల్లో అడ్మిషన్ల ప్రక్రియ పూర్తయిన వెంటనే వారికి కూడా నిధులు జమచేస్తామని హామీ ఇచ్చారు. తల్లి లేని పిల్లలకు తండ్రి లేదా సంరక్షకుల ఖాతాల్లో, అనాథ పిల్లల విషయంలో జిల్లా కలెక్టర్ నిర్దేశించిన వారికి నగదు జమ చేస్తామని తెలిపారు. ప్రైవేటు, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో చదివే 76 వేల మంది విద్యార్థులకు కూడా ఈ పథకాన్ని వర్తింపజేస్తున్నట్లు సీఎం పేర్కొన్నారు. పారదర్శకత కోసం లబ్ధిదారుల జాబితాను గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రదర్శిస్తామని, సాంకేతిక కారణాలతో ఎవరికైనా సమస్య తలెత్తితే ఈ నెల 26 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని, 30న తుది జాబితా ప్రకటిస్తామని ఆయన తెలిపారు. ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్న వారిలో బలహీన వర్గాలకే పెద్దపీట వేశామని, జనాభా సమతుల్యతలో ఇది ఒక ముందడుగు అని సీఎం అభిప్రాయపడ్డారు. అభివృద్ధి, సంక్షేమం ఎన్డీఏ ప్రభుత్వానికి రెండు కళ్లలాంటివని, సంపద సృష్టించి, ఆదాయాన్ని పెంచి, దాన్ని అభివృద్ధికి, సంక్షేమానికి ఖర్చు చేస్తామని చెప్పిన మాటను నిలబెట్టుకున్నామని చంద్రబాబు అన్నారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని బాగుచేస్తామని, కష్టాలు వచ్చినప్పుడు వెనుకడుగు వేసే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. ఇతర సంక్షేమ పథకాల అమలుపైనా ఆయన ప్రస్తావించారు.

# మెగా డిఎస్‌సిపై స్టేకి సుప్రీం కోర్టు నిరాకరణ

(మొదటిపేజీ తరువాయి)
సుప్రీం కోర్టును ఆశ్రయించినట్లు పిటిషనర్ తరపు న్యాయవాది మాథుర్ తెలిపారు. జూన్ 16న ఎపి హైకోర్టు తిరిగి ప్రారంభమవుతుందని, పిటిషనర్ ఏదైనా ఉపశమనం కోసం హైకోర్టును ఆశ్రయించవచ్చని ధర్మాసనం స్పష్టం చేసింది. అనంతరం పిటిషన్‌ను తోసిపుచ్చింది. ఏపిలో ప్రభుత్వ పాఠశాలల్లో 16,347 బోధనా పోస్టులను భర్తీ చేసేందుకు మెగా డిఎస్‌సిని ఏర్పాటు చేశారు. దాదాపు 5.72 లక్షల మంది అభ్యర్థులు నెల రోజు పాటు ఈ పరీక్షలను రాయనున్నారని, ఈ దశలో పరీక్షలను నిలిపివేయడం సాధ్యంకాదని సుప్రీం కోర్టు చెప్పింది. అయితే ఈ ప్రక్రియ అంతా ఏకపక్షంగా జరుగుతోందని, పారదర్శకంగా లేదని పిటిషనర్ పేర్కొన్నారు. 5.72 లక్షల మంది అభ్యర్థులకు నెల రోజుల పాటు బహుళ షిఫ్ట్‌ల్లో, విభిన్న ప్రశ్నపత్రాలతో ఉపయోగించి, ఆ తరువాత స్కోర్‌ల దాచి పరీక్షలను నిర్వహించాలని నిర్ణయించారని తెలిపారు. అందుకే భారత రాజ్యాంగం కింద ఆర్టికల్ 14, 15 ప్రకారం హక్కులను ఉల్లంఘిస్తుందని పిటిషనర్ తరపు న్యాయవాది వాదించారు. ఏది ఏమైనా జూన్ 16న ప్రారంభంకానున్న ఎపి హైకోర్టులోనే పిటిషన్ దాఖలు చేసుకోవాలని, ఇప్పుడు మెగా డిఎస్‌సిని నిలిపివేయడం సాధ్యం కాదంటూ స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది.

# గుజరాత్ విమాన ప్రమాదంపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి

**- అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశం**

**న్యూఢిల్లీ - సూర్యవాస్తవం, జూన్ 12:** గుజరాత్ విమాన ప్రమాదం పై ప్రధాని మోదీ స్పందించారు. ఈ మేరకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు కేంద్ర హోం మంత్రి అమిత్‌షాతో ఫోన్‌లో మాట్లాడారు. ప్రమాద ఘటనపై ఆరా తీశారు. ఘటనాస్థలి వద్ద సహాయక చర్యల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంతేకాదు ఎప్పటికప్పుడు వివరాలను తనకు అప్‌డేట్ చేయాలని కేంద్రమంత్రులను ప్రధాని ఆదేశించారు.గురువారం మధ్యాహ్నం సమయంలో అహ్మదాబాద్ సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి లండన్‌కు బయల్దేరిన ఎయిర్ ఇండియాకు చెందిన ఫ్లయిట్ నెంబర్ ఏఐ-171 విమానం మేఘానిలో కుప్పకూలిపోయింది. టేకాఫ్ అయిన నిమిషాల వ్యవధిలోనే సివిల్ ఆసుపత్రి సమీపంలో జనావాసాలపై కూలిపోయింది. ప్రమాద సమయంలో విమానంలో 242 మంది ప్రయాణికులు, 12 మంది సిబ్బంది ఉన్నారు. అయితే, విమానం కూలుతున్న దృశ్యాలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. సమాచారం అందుకున్న అధికారులు హుటా హుటిన ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంలో ప్రాణ నష్టానికి సంబంధించిన వివరాలు ఇంకా తెలియరాలేదు. ప్రమాద తీవ్రతను బట్టి మృతుల సంఖ్య ఎక్కువగానే ఉంటుందని జాతీయ మీడియా పేర్కొంటోంది.

# గుజరాత్ సీఎంకు అమిత్ షా ఫోన్

**- అహ్మదాబాద్ లో కుప్పకూలిన ఎయిరిండియా విమానం**
**- టేకాఫ్ అయిన క్షణాల్లోనే కూలిన విమానం**
**- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన అమిత్ షా**

**అహ్మదాబాద్- సూర్యవాస్తవం, జూన్ 12:** గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఈ మధ్యాహ్నం పెను విషాదం చోటుచేసుకుంది. 242 మంది ప్రయాణికులతో లండన్‌కు బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానం టేకాఫ్ అయిన క్షణాల వ్యవధి లోనే కుప్పకూలింది. ఈ ఘటన దేశ వ్యాప్తంగా కలకలం రేపింది. జనావాసాల మధ్య విమానం కూలిపోయింది. విమానం కూలిన వెంటనే ఒక్కసారిగా భారీగా మంటలు చెలరేగాయి. దీంతో ఆ ప్రాంతమంతా దట్టమైన నల్లటి పొగ అలుముకుంది. కిలోమీటర్ల దూరం వరకు ఈ పొగలు కనిపించడంతో ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు, ఇతర సహాయక బృందాలు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నాయి. ఈ విమాన ప్రమాద ఘటనపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన వెంటనే గుజరాత్ ముఖ్యమంత్రి, రాష్ట్ర హోంమంత్రి, పోలీస్ కమిషనర్‌లతో ఫోన్‌లో మాట్లాడి ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. బాధితులకు కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని, అవసరమైన పూర్తి సహాయం అందిస్తామని ముఖ్యమంత్రికి హామీ ఇచ్చారు.

# ఏడాదిలో విధ్వంసం నుంచి వికాసం వైపు ప్రయాణం

(మొదటిపేజీ తరువాయి)
నరేంద్ర మోదీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు గారి నాయకత్వలో ఏపీలో డబుల్ ఇంజన్ సర్కార్ నడుస్తోంది. ఉద్యోగాల విషయంలో మెగా డీఎస్సీ ద్వారా 16,347 పోస్టులు ప్రజా ప్రభుత్వం భర్తీ చేస్తోంది. డీఎస్సీని ఎట్టిపరిస్థితుల్లో ఆపాలని ప్రతిపక్ష పార్టీ సుమారు 24 కేసులు వేసింది. ఈ రోజుతో 24వ కేసు కూడా సుప్రీంకోర్టులో డిస్మిస్ అయింది. అవన్నీ తట్టుకుని డీఎస్సీ ప్రక్రియను పూర్తిచేస్తున్నాం.

**గడచిన పదేళ్లలో రాని పెట్టుబడులు ఏడాదిలో తీసుకువచ్చాం**

గడచిన పదేళ్లలో రానిపెట్టుబడులు ఈ ఏడాది కాలంలో తీసుకురావడం జరిగింది. రూ. 9.5 లక్షల కోట్ల పెట్టుబడుల ద్వారా 8.5 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించేందుకు ఒప్పందాలు కుదుర్చుకోవడం జరిగింది. ఇవన్నీ వివిధ దశల్లో ఉన్నాయి. డొమెస్టిక్ ఇన్వెస్ట్ మెంట్స్ లో ఏపీ భారతదేశంలోనే నెంబర్ వన్ గా ఉంది. 16శాతం పెట్టుబడులు ఏపీకి వచ్చాయి. ఇందులో భాగంగా టీసీఎస్, ఎల్జీ, ఎన్టీపీసీ గ్రీన్, ఆర్సెల్లార్ మిట్టల్, బీపీసీఎల్, రిలయన్స్ రెన్యూ పవర్ లాంటి సంస్థలు ఈ రోజు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. డబుల్ ఇంజన్ సర్కార్ ఉంది కనుకనే విశాఖ స్టీల్ ప్లాంట్ కాపాడుకోగలిగాం. రైల్వేజోన్ సాధించాం. అలాగే భోగాపురం ఎయిర్ పోర్ట్ పనులు కూడా వేగవంతంగా జరుగుతున్నాయి.

**దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా పెన్షన్లు ఇస్తున్నాం**

ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా పెన్షన్లు ఇస్తున్నాం. వృద్ధులకు రూ.వెయ్యి పెంచి రూ.4వేలు అందిస్తున్నాం. వికలాంగులకు రూ.3వేలు పెంచి రూ.6వేలు ఇస్తున్నాం. మంచానికే పరిమితమైన వారికి ప్రతినెలా రూ.15వేలు అందిస్తున్నాం. దేశంలో ఎక్కడా లేనివిధంగా 203 అన్నా క్యాంటీన్లు తిరిగి ప్రారంభించడం జరిగింది. ఆగష్టు 15 నుంచి ఉచిత బస్సు పథకం కూడా అమలుచేస్తున్నాం. దీపం పథకం ద్వారా ఇప్పటికే 2 కోట్ల గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ప్రజా ప్రభుత్వం తెలుగింటి ఆడపడుచులకు అందించడం జరిగింది. గ్యాస్ పథకంలో సవరణలు తీసుకువచ్చి సదరు నగదును మహిళల బ్యాంక్ అకౌంట్లకే నేరుగా బదిలీ చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది.

**బాబు సూపర్ సిక్స్‌లో తల్లికి వందనం హామీ నిలబెట్టుకున్నాం**

ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా తల్లికి వందనం హామీ నిలబెట్టుకుంటున్నాం. ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం అమలుచేస్తామని చెప్పాం. హామీ ఇచ్చిన విధంగా జీవో విడుదల చేయడం జరిగింది. ఈ రోజు నుంచి నగదు తల్లుల అకౌంట్లలో జమచేయడం జరుగుతుంది. రూ.13వేలు తల్లుల అకౌంట్లలో పడతాయి. రూ.2వేలు పాఠశాలల్లో మెయింటెన్స్ గ్రాంట్ కింద ఖర్చు చేయడం జరుగుతుంది. తల్లికి వందనం కింద దాదాపు 60శాతం కుటుంబాలు ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువమంది పిల్లలు ఉన్నారు. వారికి ఇద్దరుంటే రూ.26వేలు, ముగ్గురుంటే రూ.39వేలు వస్తాయి. వారి అకౌంట్లలోనే నగదు జమచేయడం జరుగుతుంది. బాబు సూపర్ సిక్స్ లో మరొక హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకోవడం జరిగింది.

**సంక్షేమం, అభివృద్ధి అనేది కూటమి ప్రభుత్వానికి జోడెద్దుల బండి**

దేశంలో ఎవరూ చేయని విధంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజాప్రభుత్వం చేపట్టడం జరిగింది. సీఎం చంద్రబాబు నేతృత్వంలో సంక్షేమం, అభివృద్ధి అనేది ఈ ప్రభుత్వానికి జోడెద్దుల బండి. మాకు చాలా క్లియర్ మాండేట్ ఇచ్చారు. ఓ వైపు ఉద్యోగాలు, ఉపాధి, అభివృద్ధితో పాటు సంక్షేమం కూడా చేస్తూ.. ప్రజలు ఏ ఆశతో కూటమికి 94శాతం సీట్లు ఇచ్చి గెలిపించారో ఆ ఆశలు నెరవేర్చే బాధ్యత మాపై ఉంది" అని మంత్రి లోకేశ్ అన్నారు.

# కూలిన ఎయిరిండియా విమానం... 242 మందికి పైగా మృతి





(మొదటిపేజీ తరువాయి)
ఢీకొట్టినట్లు తెలుస్తోంది. దీంతో విమానం అదుపుతప్పి కూలిపోయిందని ప్రత్యక్ష సాక్షులు కొందరు చెప్పినట్లు సమాచారం. ఈ ప్రమాద వార్త తెలియగానే విమానాశ్రయ అధికారులు, సహాయక బృందాలు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నాయి. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. విమానంలో ఎంతమంది సిబ్బంది ఉన్నారు, ప్రయాణికుల పరిస్థితి ఏంటి అనే విషయాలపై ఇంకా స్పష్టత రాలేదు. ఈ దుర్ఘటనలో ఆస్తి నష్టం, ప్రాణ నష్టం ఎంతమేరకు జరిగిందనే వివరాలు తెలియాల్సి ఉందని అధికారులు పేర్కొన్నారు. ఘటనకు గల కచ్చితమైన కారణాలపై దర్యాప్తు ప్రారంభించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడయ్యే అవకాశం ఉంది. ప్రయాణికుల బంధువులు ఆందోళన చెందుతున్నారు.

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా ప్యాసింజర్ విమానం కూలిపోయింది. ఆ విమానంలో మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ కూడా ఉన్నారు. ఈ ఘటనకు సంబంధించి సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక దళం, వైద్య బృందాలు సహాయక చర్యల్లో పాల్గొంటున్నాయి. ప్రమాదంలో గాయపడిన వారిని చికిత్స కోసం సమీప ఆసుపత్రికి తరలిస్తున్నారు. విమానం అహ్మదాబాద్ నుండి లండన్‌కు వెళుతుండగా. టేకాఫ్ సమయంలో చెట్టును ఢీకొనడం వల్ల ఈ ప్రమాదం జరిగిందని ప్రాథమిక సమాచారం. ప్రమాదం జరిగిన సమయంలో విమానంలో 242 మంది ఉన్నారు. పిటిఐ వార్తా సంస్థ తెలిపిన వివరాల ప్రకారం, గురువారం మధ్యాహ్నం అహ్మదాబాద్ విమానాశ్రయానికి సమీపంలోని మేఘనాని నగర్ ప్రాంతంలో విమానం కూలిపోయిందని పోలీసులు తెలిపారు.

విమానం కూలిపోయిన తర్వాత మంటలు చెలరేగాయని అగ్నిమాపక అధికారి జయేష్ ఖాదియా తెలిపారు. మంటలను ఆర్పడానికి అగ్నిమాపక యంత్రాలను సంఘటనా స్థలానికి పంపామని అహ్మదాబాద్ పోలీస్ కమిషనర్ జిఎస్ మాలిక్ తెలిపారు.

-ఎ 171 అనే విమానం మధ్యాహ్నం 1.39 గంటలకు అహ్మదాబాద్ నుండి లండన్‌కు బయలుదేరింది.

టేకాఫ్ అయిన వెంటనే, పైలట్ యఅకి ఓంజఆంజ కాల్ చేశాడు. కానీ ఆ తర్వాత విమానంతో ఎటువంటి సంబంధం లేదు. మధ్యాహ్నం 1:39 గంటలకు, మేఘాని నగర్ ప్రాంతంలోని మెంటల్ హాస్పిటల్ క్యాంపస్ సమీపంలో విమానం కూలిపోయింది.

-అహ్మదాబాద్‌లో టేకాఫ్ తీసుకుంటున్న సమయంలో ఎయిర్ ఇండియా విమానం కూలిపోయింది. విమానం అహ్మదాబాద్ నుండి లండన్ వెళుతోంది. ఆ విమానంలో మొత్తం 242 మంది ఉన్నారు, వీరిలో ఇద్దరు పైలట్లు, 10 మంది సిబ్బంది మరియు 230 మంది ప్రయాణికులు ఉన్నారు.ఈ విమాన ప్రమాదం అహ్మదాబాద్ హార్స్ క్యాంప్ నివాస ప్రాంతంలో జరిగింది. విమాన ప్రమాదంలో భారీ నష్టం జరిగే అవకాశం ఉంది. విమానం వెనుక భాగం చెట్టును ఢీకొనడమే ప్రమాదానికి కారణమని చెబుతున్నారు. ట్విట్టర్‌లో పోస్ట్ చేస్తూ, ఎయిర్ ఇండియా అహ్మదాబాద్ నుండి లండన్ గాట్విక్‌కు ఎగురుతున్న ంఎ171 విమానం ఈరోజు, జూన్ 12, 2025న కూలిపోయిందని రాసింది.

ప్రమాదం దృష్ట్యా, మెహగాని నగర్ చుట్టూ ఉన్న రోడ్లను మూసివేశారు. ఆ విమానానికి కెప్టెన్ సుమిత్ సభర్వాల్ చీఫ్ పైలట్. ఆయనకు 8200 గంటలు విమానాలు నడిపిన అనుభవం ఉంది. కో-పైలట్ క్లైవ్ కుందర్ కు 1100 గంటల విమాన ప్రయాణ అనుభవం ఉంది. 23వ నంబర్ రన్‌వే నుండి బయలుదేరిన కొద్దిసేపటికే విమానం విమానాశ్రయం ప్రహరీ గోడ వెలుపల నేలపై కూలిపోయింది.

ప్రయాణికుల వివరాలు ? దేశాలు: 169 భారతీయులు, 53 బ్రిటిష్, 7 పోర్చుగీస్, 1 కెనడియన్

గాయపడినవారు సమీప ఆసుపత్రులకు తరలింపు

ఎయిర్ ఇండియా ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్: 1800 5691 444

ప్రమాదంపై విచారణకు పూర్తి సహకారం అందజేస్తున్న ఎయిర్ ఇండియా

ప్రత్యేక హెల్ప్లైన్ నంబర్: +91 9821414954

# అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై ఏపీ సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

**- ప్రయాణికులు, సిబ్బంది, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి**

**అమరావతి - సూర్యవాస్తవం, జూన్ 12:**

అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాద ఘటన తనను తీవ్ర దిగ్భ్రాంతికి, ఆవేదనకు గురిచేసిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఈ దురదృష్టకర సంఘటన పట్ల ఆయన తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రమాదంలో చిక్కుకున్న ప్రయాణికులు, విమాన సిబ్బంది, వారి కుటుంబ సభ్యులతో పాటు, ఈ ఘటన వల్ల ప్రభావితమైన స్థానిక నివాసితుల గురించి తాను ఆందోళన చెందుతున్నట్లు తెలిపారు. "అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాద వార్త నన్ను తీవ్రంగా కలచివేసింది. ఈ ఘటన చాలా బాధాకరం" అని చంద్రబాబు వివరించారు. బాధిత ప్రయాణికులు, సిబ్బంది, వారి కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. వారందరి కోసం తాము ప్రార్థనలు చేస్తున్నామని, ఈ కష్ట సమయంలో వారికి భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్ నగరంలో గురువారం పెను విషాదకర సంఘటన చోటుచేసుకుంది. అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి లండన్‌కు బయల్దేరిన ఎయిర్ ఇండియాకు చెందిన బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కుప్పకూలింది. ఈ దుర్ఘటన నగరంలోని మేఘాణి ప్రాంతంలో సంభవించినట్లు అధికారులు తెలిపారు.

వివరాల్లోకి వెళితే, ప్రణాళిక ప్రకారం లండన్‌కు పయనమైన ఈ విమానం, గాల్లోకి లేచిన కొద్ది నిమిషాలకే సాంకేతిక సమస్యలు తలెత్తాయో లేక మరేదైనా కారణమో తెలియదు కానీ, అదుపుతప్పి నేలకూలింది. ప్రమాదం జరిగిన వెంటనే విమానం నుంచి దట్టమైన నల్లటి పొగలు ఆకాశంలోకి ఎగిసిపడ్డాయి. కిలోమీటర్ల దూరం వరకు ఈ పొగలు వ్యాపించడంతో స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు.

## సంపాదకీయం

### విమర్శలకు కేంద్ర బిందువుగా
# ట్రంప్ పాలనా విధానాలు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాలనా విధానాలు మరో సారి విమర్శలకు కేంద్రబిందువుగా మారాయి. ప్రభుత్వ యంత్రాంగాన్ని వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటూ, తనకు వ్యతిరేకమైన వారిని లక్ష్యంగా చేసుకుంటున్నారన్న ఆరోపణలు ట్రంప్‌పై బలంగా వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో, టెస్లా అధినేత ఎలాన్ మస్క్‌తో ఆయన విభేదాలు ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ట్రంప్ వ్యక్తిగత రాగద్వేషాలను పాలనా విధానంగా మలచుకుంటున్నారని, ఇది అమెరికా ప్రజాస్వామ్యానికి ముప్పు తెచ్చే అవకాశం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.డొనాల్డ్ ట్రంప్, ఎలాన్ మస్క్ మధ్య సంబంధాలు ఒకప్పుడు ఆహ్లాదకరంగా ఉండేవి. 2016 అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ విజయం తర్వాత, మస్క్ ఆయన ఆర్థిక సలహా మండలిలో చేరారు. అయితే, పారిస్ ఒప్పందం నుంచి అమెరికా వైదొలగడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ మస్క్ ఆ పదవికి రాజీనామా చేశారు. 2022లో ట్రంప్ రాజకీయ జీవితం నుంచి తప్పుకోవాలని మస్క్ సూచించినప్పటికీ, 2024 ఎన్నికల్లో రిపబ్లికన్ల విజయం కోసం 25 కోట్ల డాలర్లు విరాళంగా ఇచ్చి ట్రంప్‌కు మద్దతు పలికారు. అయినప్పటికీ, వ్యాపార, రాజకీయ అవసరాలతో ప్రారంభమైన ఈ బంధం ఇప్పుడు విడిపోయే దశకు చేరింది. ట్రంప్, మస్క్ సంస్థలకు ఇచ్చిన ప్రభుత్వ రాయితీలు, కాంట్రాక్టులను రద్దు చేస్తానని బెదిరించడం ఈ విభేదాలను మరింత తీవ్రతరం చేసిందిమస్క్ నేతృత్వంలోని స్పేస్‌ఎక్స్, అమెరికా అంతరిక్ష పరిశోధనలో కీలక పాత్ర పోషిస్తోంది. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వ్యోమగాములను, ఆహారం, పరికరాలను తరలించేందుకు స్పేస్‌ఎక్స్ యొక్క డ్రాగన్ స్పేస్‌క్రాఫ్ట్‌పై నాసా ఎక్కువగా ఆధారపడుతోంది. గత ఎనిమిదేళ్లలో స్పేస్‌ఎక్స్‌కు 2,000 కోట్ల డాలర్లకు పైగా ప్రభుత్వ కాంట్రాక్టులు లభించాయి. ట్రంప్ ఈ కాంట్రాక్టులను రద్దు చేస్తే, అమెరికా అంతరిక్ష పరిశోధనలకు తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మస్క్ ఒకవైపు ఈ సేవలను ఉపసంహరించే హెచ్చరికలు జారీ చేసినప్పటికీ, తర్వాత వెనక్కి తగ్గారు, దీనివల్ల ఈ వివాదం మరింత జటిలమైంది.ట్రంప్, మస్క్ మధ్య విభేదాలకు మరో కారణం హరిత ఇంధన విధానాలు. విద్యుత్ వాహనాలు, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన నిధులను కుదించేందుకు ట్రంప్ సర్కారు ప్రతిపాదించిన బిల్లును మస్క్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. టెస్లా ద్వారా విద్యుత్ వాహన రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన మస్క్, ఈ విధానాలు తన వ్యాపార లక్ష్యాలకు విఘాతం కలిగిస్తాయని భావిస్తున్నారు. ఈ విషయంలో ట్రంప్ ఏకపక్ష నిర్ణయాలు ఆయన సన్నిహితులకు సైతం ఆమోదయోగ్యంగా లేవని స్పష్టమవుతోంది.ట్రంప్ ఏకపక్ష విధానాలు, వ్యక్తిగత రాగద్వేషాలను పాలనలో ప్రతిబింబించే తీరు అమెరికా ప్రతిష్ఠను దెబ్బతీస్తున్నాయని విమర్శకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతర్జాతీయ సంబంధాల్లో అనిశ్చితిని సృష్టిస్తూ, దేశ ఆర్థిక, విజ్ఞాన రంగాలపై దీర్ఘకాలిక ప్రభావం చూపే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. ట్రంప్ ధోరణులు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా ఉన్నాయని, ఇది అమెరికా రాజకీయ వ్యవస్థలో సంక్షోభాన్ని తీవ్రతరం చేస్తుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.డొనాల్డ్ ట్రంప్, ఎలాన్ మస్క్ మధ్య విభేదాలు కేవలం వ్యక్తిగత గొడవలుగా మాత్రమే కాక, అమెరికా పాలనా విధానాలు, అంతర్జాతీయ సంబంధాలపై తీవ్ర ప్రభావం చూపే సమస్యగా మారాయి. అధికారాన్ని వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఉపయోగించుకునే ధోరణి, ప్రజాస్వామ్య విలువలను బలహీనపరిచే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ వివాదం అమెరికా రాజకీయ, ఆర్థిక భవిష్యత్తుపై ఎలాంటి ప్రభావం చూపనుందో చూడాల్సి ఉంది. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ గెలుపు కోసం తీవ్రంగా శ్రమించినవారిలో ఎలాన్ మస్క్ ఒకరు. అందుకే రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయనను డోజ్ కు చీఫ్‌గా నియమించారు. కానీ ప్రభుత్వ ఖర్చులపై ఇరువురి మధ్య అభిప్రాయ భేదాల కారణంగా మస్క్ పదవి నుంచి ఇటీవలే వైదొలిగారు. తాను సూచనలు చేస్తుంటే.. మంత్రులు నిర్ణయాలు తీసుకుంటారని అసహనం వ్యక్తం చేశారు.ఇంతలోనే మస్క్ చేసిన ట్వీట్ సంచలనంగా మారింది. జెఫ్రీ ఎపిస్టీన్ సెక్స్ కుంభకోణంలో ట్రంప్ పేరు ఉందని ఆరోపించిన మస్క్.. ఎలాంటి ఆధారాలు చూపలేదు. తరువాత ఆ ట్వీట్లను తొలగించారు. ఈ ఆరోపణలపై ట్రంప్ స్పందిస్తూ. "ఇది పాత విషయం. ఎపిస్టీన్ లాయర్ కూడా నాకు సంబంధం లేదని ప్రకటించారు' అని అన్నారు. కేవలం తనకు ఎపిస్టీన్‌తో పరిచయం మాత్రమే ఉందని, తాను అతడితో కలిసి ఎలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాల్లో పాలుపంచుకోలేదని ట్రంప్ కొట్టిపారేశారు.




## ఫార్మా పరిశ్రమలో గ్యాస్ లీక్

### - ఇద్దరు మృతి - ఒకరి పరిస్థితి విషమం

**పరవాడ- సూర్యవాస్తవం, జూన్ 12:** పరవాడ జవహర్లాల్ నెహ్రూ ఫార్మాసిటీలో ప్రమాదం సాయి శ్రేయాస్ ఫార్మాస్యూటికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ లో గ్యాస్ లీకై ఇద్దరు మృతి చెందారు. ఒకరి పరిస్థితి విషమంగా వుంది. పనిచేస్తున్న ముగ్గురు ఉద్యోగులు గ్యాస్ లీక్ ఘటనపై సమగ్ర విచారణ చేయాలని ఫార్మాసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు గతంలో కూడా ప్రమాదం జరిగిందని భద్రతా ప్రమాణాలు వైఫల్యం వలనే ఈ ప్రమాదం జరిగిందని గని శెట్టి అన్నారు. మృతులు పరిమి చంద్రశేఖర్ (సేఫ్టీ మేనేజర్), సరగడం కుమార్. బైడు బైసల్ అనే వ్యక్తి చికిత్సల పొందుతున్నాడు. మృతదేహాలను కేజీహెచ్ మార్చురీకి తరలించారు.

# "రక్తదాత ప్రాణాలను కాపాడే వ్యక్తితో సమానం"

## - నేడు ప్రపంచ రక్త దాతల దినోత్సవం




**అమరావతి- సూర్యవాస్తవం, జూన్ 12**

అత్యవసర పరిస్థితుల్లో మరొకరి ప్రాణం పోసేది రక్తదానం. దీనిని కృత్రిమంగా ఉత్పత్తి చేయడం సాధ్యపడదు. రక్తదానం ఒక పవిత్ర కార్యని. పోయిన ప్రాణాలను మనము ఎలాగో తీసుకురాలేము. చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడే ప్రాణాలను ఒక్కోసారి సాటి మనిషి రక్తంతో కాపాడగలం. ఇది రక్త దానంతోనే సాధ్యం. పుట్టినరోజులు, పెళ్లిరోజులు చేసుకుంటూ బంధుమిత్రులకు విందు ఇవ్వడం కంటే ఇలాంటి రోజులలో రక్తదానం చేయడం గొప్ప సంతృప్తి నిస్తుంది. అయితే దురదృష్టవశాత్తు రక్తదానంపై ప్రజలలో ఇంకా సరైన అవగాహన లేదు. ఎన్నో అపోహలు వెంటాడు తున్నాయి. రక్తదానం చేస్తే లాభాలేంటి అనే అంశాలపై ప్రపంచ రక్తదాతల దినోత్సవ సందర్భంగా డాక్టర్ పూదోట లిల్లీ మేరి, ప్రిన్సిపల్, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, కొడంగల్ తో ప్రత్యేక కథనం..,

విధి వంచితులకు, క్షతగాత్రులకు, ప్రమాదం బారిన పడి అల్లాడే వారిని బతికించడానికి ఇవ్వాల్సింది రక్తం. ఒకప్పుడు రక్తదానం చేయాలంటే భయపడేవారు. ఇప్పుడు రక్తం ఇవ్వ డానికి ముందుకు వస్తుండడం శుభపరిణామం. రాష్ట్రంలో ఎంతోమంది దాతలు రక్త నిధి కేంద్రాలను ఏర్పాటు చేసి అవసరమైన వారికి రక్తం అందించి ఎంతో మంది అభాగ్యుల ప్రాణాలు నిలుపుతున్నారు. ప్రాణం నిలపడానికి అవసరమైన ఈ రక్తం గురించి చాలామందికి తెలియదు. అసలు రక్తదానం ఎందుకు చేయాలి. రక్తదానం చేయాలంటే ఎవరిని సంప్రదించాలి.

*ఎవరు రక్తదానం చేయాలి :*

18 నుంచి 65 సంవత్సరాల లోపు ఉండి 45 కిలోల కంటే బరువు ఎక్కువగా ఉన్న ఆరోగ్యవంతులు రక్తదానం చేయ వచ్చు. గతంలో రక్తదానం చేసి ఉంటే మూడు నెలల తర్వాత తిరిగి చేయవచ్చును. రక్తపోటు సాధారణ స్థితిలో ఉన్నవారు, గుండె జబ్బులు లేనివారు రక్తదానం చేయవచ్చును. రక్త దానం చేసినా చేయకపోయినా ప్రతి మనిషి రక్తనీలోని జీవ కణాల జీవిత కాలము నాలుగు నెలలు మాత్రమే. రక్తదానం చేసిన తర్వాత 24 గంటల లోగా ప్లాస్మా ఏర్పడుతుంది. నాలుగు వారాల్లోగా జీవ కణాలు ఏర్పడతాయి.

*రక్త మార్పిడి ఎందుకు?*

రక్తంలో భాగంగా ఉండే కొన్ని అంశాలు తగ్గిన, శరీరంలో తగినంత రక్తం లేకపోయినా, రక్త మార్పిడి అవసరము. మన రాష్ట్రంలో అత్యవసరంగా రక్తాన్ని ఎక్కించాల్సిన కేసులు ఎక్కువ కావడం గమనార్హం. రక్తం అవసరమైన వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. రోడ్డు ప్రమాదాలలో గాయపడిన వారికి, రక్తహీనతతో బాధపడే వారికి, సికిల్ సెల్, తల సేమియా వంటి జన్యు సంబంధ వ్యాధులకు గురైనప్పుడు రక్తమార్పిడి తప్పనిసరి. తల సేమియా వ్యాధిగ్రస్తులకు హిమోగ్లోబిన్ తయారయ్యే జన్యువులు లోపిస్తాయి. వీరికి ప్రతి 20 రోజులకోసారి రక్త మార్పిడి జరగాలి. సికిల్ సెల్, అనీమియా వ్యాధిగ్రస్తులకు ఎర్ర రక్త కణాలు కొడవలి ఆకారంలోకి మారిపోయి రక్తప్రసరానికి ఆక్సిజన్ సరఫరాకు పనికి రాకుండా పోతాయి. కొంతమంది స్త్రీలలో ప్రసవం తర్వాత పోస్ట్ పార్టం హేమరేజ్ అనే సమస్య వస్తుంది. ఫలితంగా రక్తస్రావ సమస్యకు గురవుతారు. అలాంటి వారికి రక్తమార్పిడి అవసరం అవుతుంది.

*రక్తము రకాలు:*

రక్తంలో నాలుగు గ్రూపులుంటాయి. ఏ, బి, ఓ, ఏబి ఆర్హెచ్ పాజిటివ్ లు, నాలుగు ఓ ప్లస్, ఎ ప్లస్, బి ప్లస్, ఏ బి ప్లస్ లు ఉంటాయి. ఆర్ హెచ్ నెగిటివ్‌లు నాలుగు ఓ మైనస్, ఏమైనస్, బి మైనస్, ఏబి మైనస్ గ్రూపుల వారు. నాలుగు గ్రూపుల వారికి రక్తదానం చేసే అవకాశంఉంటుంది. దేశ జనాభాలో రక్తము 1శాతం ఒకటి నుంచి1.5శాతం వరకు అవసరము అవుతుందని సర్వే రిపోర్ట్ లు తెలియజేస్తున్నాయి. కానీ రక్త సేకరణ మాత్రము 0.80శాతం వరకు రక్తాన్ని సేకరిస్తున్నారు. అంటే మన జనాభాలో 0.20శాతం మంది రక్తం దొరకగా మృత్యువాత పడుతున్నారని గణాంకాలు చెప్తు న్నాయి. దీనిని బట్టి రక్తదాన ఆవశ్యకత ఎంత ఉందో అర్థం చేసుకోవచ్చు. దేశ జనాభాలో ప్రతి వంద మందిలో 400 నుంచి 450 మందికి ఓ ప్లస్ రక్తము, 200 నుంచి 250 మందికి ఏ ప్లస్ రక్తము, 200 నుంచి 250 మందికి బి ప్లస్ రక్తము, 70 నుంచి 80 మందికి ఏబి ప్లస్ రక్తము, ఒక శాతం చొప్పున నెగటివ్ గ్రూప్ రక్తము ఉంటుంది.

*ఎర్ర రక్త కణాలు:*

రక్తంలో 40- 45 శాతం ఉంటాయి. ఊపిరితిత్తుల నుంచి శరీరంలోని కణాలన్నినీటికీ ఆక్సిజన్ తీసుకువెళ్తాయి. తిరిగి కార్బన్డయాక్సైడ్ ను ఊపిరితిత్తులకు మోసుకు వస్తాయి. రక్తము నుంచి వేరు చేసిన తర్వాత 30-35 రోజుల వరకు నిల్వ ఉంటాయి. వ్యాధులు రాకుండా రక్షించేది మాత్రం తెల్ల రక్త కణాలే.

*ప్లాస్మా:*

రక్తంలో 55 నుంచి 60 శాతం వరకు ప్లాస్మాకణాలు ఉంటాయి. రక్తంలో ఉండే ద్రవరూపము ప్లాస్మా. ప్లాస్మాలో 92 శాతం నీరు, ఏడు శాతం ప్రోటీన్లు, ఒక శాతం ఖనిజాలు ఉంటాయి. దీని రక్తం నుంచి వేరు చేసిన తర్వాత ఒక ఏడాది వరకు నిల్వ చేయవచ్చు.

*ప్లేట్లెట్స్ (రక్త కణాలు):*

రక్తము గడ్డ కట్టడానికి, వీటి పరిమాణం తగ్గితే రక్తస్రావాన్ని ఆపడం కష్టం. ప్లేట్లెట్స్ కణాలను తీసిన రోజే అవసరమైన వారికి ఎక్కిస్తారు.

*క్రయోప్రెసిపిటెట్ (ఫ్యాక్టర్-8):*

హిమోఫిలియా ఉన్నవారికి దీనిని ఎక్కిస్తారు. దీనికి గడ్డ కట్టించే స్వభావం ఉంటుంది.

*రక్తదానం చేయాలనుకుంటే :*

హైదరాబాద్ నగరంలో సుమారు 150 కి పైగా రక్తనిధి కేంద్రాలున్న రక్తనిది సేకరణకు ప్రభుత్వ ఆసుపత్రులలో గల రక్తనిధి కేంద్రాలకుగాని, రెడ్ క్రాస్ రక్తనిధి కేంద్రాలకుగాని, అనుమతి పొందిన రక్త నిధి కేంద్రాలకు మాత్రమే ప్రభుత్వం సేకరణకు అనుమతినిచ్చింది..

*రక్తం అవసరమైతే:*

రక్తం అవసరమైన వ్యక్తులు నగరంలోని అనుమతి పొందిన రక్తం కేంద్రాల నుంచి రక్తాన్ని తీసుకోవాలి. ప్రభుత్వ, రెడ్ క్రాస్ రక్తనిధి కేంద్రంలో తలసేమియా వ్యాధిగ్రస్తులకు ఉచితంగానూ మిగిలిన వ్యక్తులకు ఏ గ్రూపు రక్తం అయినా 1050 రూపాయలకు ఇస్తారు.

# ఏడాదిలో ఎంతో పరిణితి



**విజయవాడ - సూర్యవాస్తవం, జూన్ 12**

నారా లోకేష్ అంటే ఒక వ్యక్తి కాదు.. శక్తి అంటు న్నారు రాజకీయ ప్రత్యర్థులు. మొన్నటి వరకు రాజకీయాల తెలియవు.. సమర్థుడు కాదు అంటూ ముద్ర వేసే ప్రయత్నం చేశారు. కానీ ఇప్పుడు ఏం రాజకీయాలు చేస్తున్నారు రా అంటూ ప్రత్యర్థుల సైతం ఆశ్చర్యపోయేలా చేస్తున్నారు నారా లోకేష్.ఏపీ భవిష్యత్తుతో ముడిపడిన నాయకుడు నారా లోకేష్. ఇంతింతై వటుడింతై అన్నట్టు నారా లోకేష్ తనను తాను ఆవిష్కరించుకున్నారు. ఇబ్బందులతో పాటు చిక్కుముళ్లను అధిగమించి భావి నాయకుడిగా ఏపీ రాజకీయాల్లో తనదైన ముద్ర చాటుకున్నారు. నియంతృత్వాన్ని, నిర్బంధాలను దాటుకొని తనను తాను ప్రూవ్ చేసుకున్నారు. రాష్ట్ర మంత్రిగా, తెలుగు దేశం పార్టీని నడిపించే సైనికుడిగా ద్విపాత్రాభినయం చేస్తున్నారు. టిడిపిని నడిపించే భావి నాయకుడిగా పార్టీలో ఆత్మవిశ్వాసం పెంపొందించుకోగలిగారు. ప్రభుత్వంలో సైతం కీలక పాత్ర పోషిస్తూ.. ప్రజలకు సుపరిపాలన అందిస్తూ.. నిజమైన నాయకుడు ఇలా ఉండాలి అనే మాదిరిగా ప్రత్యర్థుల నుంచి సైతం అభినందనలు అందుకున్న నేత నారా లోకేష్.నారా లోకేష్ అంటే ఒక వ్యక్తి కాదు.. శక్తి అంటున్నారు రాజకీయ ప్రత్యర్థులు. మొన్నటి వరకు రాజకీయాలు తెలియవు.. సమర్థుడు కాదు అంటూ ముద్ర వేసే ప్రయత్నం చేశారు. కానీ ఇప్పుడు ఏం రాజకీయాలు చేస్తున్నారు రా అంటూ ప్రత్యర్థుల సైతం ఆశ్చర్యపోయేలా చేస్తున్నారు నారా లోకేష్. ప్రస్తుతం రెడ్ బుక్ క్రియేటర్ గా ప్రతిపక్ష పార్టీలకు బ్రాండ్ అంబాసిడర్ గా మారిపోయారు లోకేష్. లోకేష్ 1.0 ఒక ఎత్తు.. 2.0 అన్నది మరో ఎత్తు అన్నట్టు విశ్వరూపం చూపిస్తున్నారు. ఈ రోజున ఆయన పార్టీలో ప్రభుత్వంలో తనదైన ముద్ర వేసుకున్నారు. తండ్రి చంద్ర బాబును అనుసరిస్తూనే పాలిటిక్స్‌లో తనకంటూ ఒక కొత్త వరవడిని సృష్టించుకున్నారు. తండ్రి ఐటి అంటే కుమారుడు వాట్సాప్ గవర్నెన్స్‌ని తెచ్చారు. ఎన్నో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుడుతున్నారు.నారా లోకేష్ ను నిశితంగా పరిశీలిస్తే ఆయన మెచ్యూరిటీ లెవెల్స్ గణనీయంగా పెరిగాయని ఒప్పుకోక తప్పని పరిస్థితి. ఆయన ప్రభుత్వ మంత్రిత్వ శాఖల పట్ల పూర్తి అవగాహనతో ఉన్నారు. లోకేష్ ప్రసంగాలు కూడా ఆకట్టుకునేలా ఉన్నాయి. అందుకే తెలుగుదేశంలో భావి నాయకుడిగా లోకేష్ కీర్తించ బడుతున్నారు. లోకేష్ ఇంటా గెలిచారు.. రచ్చ కూడా గెలుస్తున్నారు. అటు బిజెపి అగ్రనాయకత్వం సైతం లోకేష్ విషయంలో సానుకూలత ప్రదర్శిస్తోంది. ఏ నోటితో అయితే లోకేష్ వారసత్వ రాజకీయం పై మాట్లాడారో.. అదే నరేంద్ర మోడీ ప్రత్యేకంగా విందుకు పిలిచారంటే లోకేష్ పరిమితి ఏ స్థాయిలో పెరిగిందో గుర్తుచేసుకోవాలి. ఒక్కమాటలో చెప్పాలంటే లోకేష్ టిడిపి భావి నాయకుడు. అందులో ఎంతవరకు అనుమానం లేదు. కానీ ఆయన కూటమిని సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్న తీరు మాత్రం అభినందనలు అందుకుంటుంది.

# కమలం క్యాడర్‌లో నిరుత్సాహం

## - నమ్ముకున్న వాళ్లకు రాని పదవులు



**విజయవాడ - సూర్యవాస్తవం, జూన్ 12**

ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు పురంద్రీశ్వరిపై వత్తిడి పెరుగుతున్నట్లుంది. ఒకవైపు కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా నామినేటెడ్ పోస్టులను భర్తీ చేస్తూ బీజేపీ నేతలకు అన్యాయం చేస్తుందన్నది పార్టీలో అందరి నోటా వినిపిస్తున్న మాట. కేంద్ర నాయకత్వంపైనా, ఇటు ముఖ్య మంత్రి చంద్రబాబుపైన వత్తిడి తెచ్చి ఎక్కువ పదవులను రాబట్టుకునేలా ప్రయత్నించడంలో పురంద్రీశ్వరి విఫలమవుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పురం దీశ్వరి పార్టీ అధ్యక్షురాలిగా బాధ్యతలను చేపట్టిన తర్వాత మొన్నటి ఎన్నికల్లోనూ తక్కువ స్థానాలను పొత్తులో భాగంగా తీసుకున్నారని, అదే సమయంలో నామినేటెడ్ పదవుల విషయంలోనూ అన్యాయం చేస్తున్నా పెదవి విప్పడం లేదని కొందరు నేతలు అంటున్నారు. బీజేపీకి కేటాయించిన నాలు గైదు పోస్టుల్లోనూ తెలుగుదేశం పార్టీ నుంచి వచ్చి బీజేపీలో చేరిన వాళ్లకు మాత్రమే నామినేటెడ్ పదవులు దక్కుతు న్నాయని, బీజేపీలో తొలి నుంచి ఉన్నవారికి, పార్టీలో సుదీర్ఘకాలం నుంచి పనిచేస్తున్న వారికి పదవులు ఇప్పించుకోవడంలో చిన్నమ్మ ఫెయిల్ అయ్యారని సొంత పార్టీ నేతలేఅంటున్నారు. సామాజికవర్గం కోణం లో కూడా పదవుల పంపిణీ బీజేపీకి కేటా యించిన విషయంలో జరగలేదని అంటు న్నారు. రాజ్యసభ, ఎమ్మెల్సీ పదవుల విషయంలో కేంద్రపార్టీ నాయకత్వం తొలి నుంచి పార్టీలో ఉన్నవారికి పదవులు ఇస్తుంటే, నామినేటెడ్ పదవులు మాత్రం ఇతరపార్టీల నుంచి వచ్చిన వారికి ఇవ్వడమేంటన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. తన ప్రమేయం ఏమీ లేదని... పురంద్రీశ్వరి అయితే నామినేటెడ్ పోస్టుల భర్తీ విషయంలోనూ తన ప్రమేయం ఏమీ లేదని చెబుతున్నారు. కేవలం కేంద్ర నాయకత్వం సూచనల మేరకే అన్ని పదవుల భర్తీ జరుగుతుందని చెబుతున్నారు. పురంద్రీశ్వరి రాష్ట్ర పార్టీ అధ్యక్షురాలిగా ఉన్నప్పటికీ తన ప్రమేయం లేకుండానే నేరుగా టీడీపీ నాయకత్వం కేంద్రంలోని పెద్దలతో మాట్లాడి పదవులను భర్తీ చేస్తున్నారని అంటున్నారు. బీజేపీ నాయకులు మాత్రం తమకు పదవులు దక్కకపోవడానికి కారణం పురంద్రీశ్వరి మెతక వైఖరి అని చెబుతున్నారు. పట్టుబట్టే నైజం లేకపోవడం వల్లనే చాలా పదవులు తమకు రాకుండా కోల్పోవాల్సి వస్తుందని, ఇకనైనా త్వరలో బర్తీ కానున్న పోస్టుల్లో బీజేపీ నేతలకు న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని చిన్నమ్మపై వత్తిడి తెచ్చేందుకు కొందరు నేతలు సిద్ధమవుతున్నారు.

### మృతుల కుటుంబాలకు ..
# భారీ పరిహారం ప్రకటించిన టాటా గ్రూప్

**- మృతి చెందిన ప్రతి ఒక్కరి కుటుంబానికి కోటి రూపాయల పరిహారం ప్రకటన**

**- క్షతగాత్రుల పూర్తి వైద్య ఖర్చులను తామే భరిస్తామని వెల్లడి**

**అహ్మదాబాద్- సూర్యవాస్తవం, జూన్ 12:** అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాద ఘటనలో మరణించిన వారి కుటుంబాలకు ఎయిరిండియా యాజమాన్య సంస్థ టాటా గ్రూప్ అండగా నిలిచింది. ఈ దుర్ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన టాటా గ్రూప్, మృతుల కుటుంబాలకు భారీ ఆర్థిక సహాయాన్ని ప్రకటించింది. ప్రతి కుటుంబానికి కోటి రూపాయల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందించనున్నట్లు వెల్లడించింది. అంతేకాకుండా, ఈ ప్రమాదంలో గాయపడిన వారి వైద్య ఖర్చులన్నింటినీ తామే భరిస్తామని స్పష్టం చేసింది. ఈ మేరకు టాటా సన్స్ ఛైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ ఓ ప్రకటన విడుదల చేశారు. "ఎయిరిండియా ప్రమాద ఘటన మమ్మల్ని తీవ్రంగా కలచివేసింది. ఈ బాధను మాటల్లో చెప్పలేకపోతున్నాం. ప్రమాదంలో ఆప్తులను కోల్పోయిన కుటుంబాలకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం" అని ఆయన అన్నారు. "ఈ విషాదంలో ప్రాణాలు కోల్పోయిన ప్రతి వ్యక్తి కుటుంబానికి టాటా గ్రూప్ తరఫున రూ.1 కోటి అందజేస్తాం. గాయపడిన వారి వైద్య ఖర్చులను కూడా మేమే భరిస్తాం. వారి సంరక్షణ బాధ్యత కూడా మాదే. అంతేకాకుండా, బీజే మెడికల్ హాస్టల్ నిర్మాణానికి మా వంతుగా తోడ్పాటు అందిస్తాం" అని చంద్రశేఖరన్ తన ప్రకటనలో వివరించారు.

## యూపీఐ లావాదేవీలపై ఛార్జీలు..

### - కేంద్రం సంచలన ప్రకటన




**న్యూఢిల్లీ - సూర్యవాస్తవం, జూన్ 12:** దేశవ్యాప్తంగా యూపీఐ ఆధారిత డిజిటల్ చెల్లింపుల వినియోగం రోజురోగు పెరుగుతోంది. చిన్న కిరాణా దుకాణం నుంచి పెద్ద వ్యాపార సంస్థల వరకు యూపీఐ ద్వారా లావాదేవీలు సర్వసాధారణమయ్యాయి. ప్రస్తుతం ఈ చెల్లింపులపై ఎటువంటి ఛార్జీలు లేనప్పటికీ, త్వరలో మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) ఛార్జీలను విధించేందుకు కేంద్రం యోచిస్తోందన్న వార్తలు ఆంగ్ల మీడియాలో వచ్చాయి. అయితే, ఈ వార్తలను కేంద్రం క్లారిటీ ఇచ్చింది.యూపీఐ లావాదేవీలపై ఎండీఆర్ ఛార్జీలు విధించే ప్రతిపాదనలు పూర్తిగా ఊహాగానాలని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఈ ప్రచారం తప్పుదోవ పట్టించేలా ఉందని, పౌరుల్లో అనవసర ఆందోళనలకు కారణమవుతుందని ఎక్స్‌లో ఒక ప్రకటనలో తెలిపింది. డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని పునరుద్ఘాటించిందిఅధిక విలువైన యూపీఐ లావాదేవీల నిర్వహణకు ఖర్చులు పెరుగుతున్నాయని బ్యాంకులు, ఫిన్‌టెక్ సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు కొన్ని మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఈ నేపథ్యంలో, రూ.3 వేలకు పైబడిన లావాదేవీలపై ఎండీఆర్ ఛార్జీలను విధించేందుకు కేంద్రం చర్చలు జరుపుతోందని, బ్యాంకులు, ఎన్‌పీసీఐ, ఫిన్‌టెక్ సంస్థలతో సంప్రదింపుల తర్వాత ఒకటి లేదా రెండు నెలల్లో నిర్ణయం తీసుకోవచ్చని వార్తలు వచ్చాయి. అయితే, ఈ వార్తలను కేంద్రం నిరాధారమైనవిగా కొట్టిపారేసింది.2022 వరకు యూపీఐ ఆధారిత చెల్లింపుల ప్రాసెసింగ్ కోసం వ్యాపారులు బ్యాంకులకు ఒక శాతం లోపు ఎండీఆర్ ఛార్జీలు చెల్లించేవారు. అయితే, డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించేందుకు కేంద్రం 2022లో ఈ ఛార్జీలను తొలగించింది. అప్పటి నుంచి ఈ ప్రాసెసింగ్ ఖర్చులను భర్తీ చేసేందుకు బ్యాంకులు, ఫిన్‌టెక్ సంస్థలకు కేంద్రం సబ్సిడీలు అందిస్తోంది.ఒకవేళ ఎండీఆర్ ఛార్జీలు తిరిగి విధించినా, అవి వ్యాపారులపైనే ఉంటాయి, యూజర్లపై కాదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. యూపీఐ వినియోగదారుల నుంచి ఎలాంటి ఛార్జీలు వసూలు చేయరని స్పష్టమైంది. యూపీఐ లావాదేవీలపై ఛార్జీల విధానంపై వచ్చిన ఊహాగానాలను కేంద్రం ఖండించడంతో ఈ అంశంపై స్పష్టత వచ్చింది. డిజిటల్ చెల్లింపులను మరింత ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం కషి చేస్తోందని, యూజర్లకు ఎటువంటి ఆర్థిక భారం ఉండబోదని నిర్ధారించింది.

## మెగా డిఎస్‌సి పరీక్షలకు 91.84 శాతం మంది హాజరు

**అమరావతి - సూర్యవాస్తవం, జూన్ 12:** మెగా డిఎస్‌సిలో భాగంగా ఆరవ రోజైన గురువారం నిర్వహించిన పరీక్షకు 91.84 శాతం మంది అభ్యర్థులు హాజరైనట్లు కన్వీనర్ ఎం.వి కృష్ణారెడ్డి తెలిపారు. గణిత పరీక్షకు రాష్ట్ర వ్యాప్తంగా 39,048 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 35,862 మంది హాజరయ్యారని ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా గురువారం ఉదయం 117 పరీక్షా కేంద్రాల్లో జరిగిన స్కూల్ అసిస్టెంట్ (నాన్ లాంగ్వేజ్) గణిత పరీక్షకు 21,825 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 20,254 (92.80శాతం) మంది హాజరయ్యారని తెలిపారు. మధ్యాహ్నం 92 కేంద్రాల్లో జరిగిన స్కూల్ అసిస్టెంట్ (నాన్ లాంగ్వేజ్) గణితం, కన్నడ, ఒడియా, తమిళం, ఉర్దూ మాధ్యమాల్లో గణిత బోధనకు 17,223 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, 15,608 (90.62 శాతం) మంది హాజరయ్యారని వెల్లడించారు. రెండు పూటల్లో నెల్లూరు జిల్లా నుంచి అత్యధికంగా అభ్యర్థులు పరీక్షలకు హాజరైనట్లు కృష్ణారెడ్డి పేర్కొన్నారు.

## ఏపీ 10వ తరగతి సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు విడుదల

**అమరావతి - సూర్యవాస్తవం, జూన్ 12:** ఏపీలో పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు గురువారం సాయంత్రం విడుదలయ్యాయి. మొత్తంగా 1,23,477మంది విద్యార్థులు పరీక్షలు రాయగా.. 76.14శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు అధికారులు ప్రకటించారు. బాలికల్లో 80.10శాతం, బాలురలో 73.55 శాతం ఉత్తీర్ణత నమోదైందని అన్నారు. విద్యార్థులు జూన్ 13 నుంచి 19వ తేదీ వరకు రీకౌంటింగ్/ రీవెరిఫికేషన్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. రీకౌంటింగ్‌కు ఒక్కో సబ్జెక్టుకు రూ.500, రీవెరిఫికేషన్‌కు రూ.1000 చొప్పున చెల్లించాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. సప్లిమెంటరీ పరీక్షలను మే 19 నుండి 28వ తేదీ వరకు నిర్వహించిన సంగతి తెలిసిందే.

# వన్ ఇయర్‌లో ఏం చేశారంటే...

**విజయవాడ - సూర్యవాస్తవం, జూన్ 12**

ఏపీలో కూటమి అధికారంలోకి రాగానే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై ఫోకస్ పెట్టింది.. రాజధాని అమరావతి, పోలవరం, రోడ్లకు మరమ్మతులతో పాటుగా సూపర్ సిక్స్‌లో భాగంగా వరుసగా పథకాలను అమలు చేస్తోంది. పింఛన్ డబ్బుల్ని రూ.4వేలకు పెంచారు.. డీఎస్సీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు వంటి నిర్ణయాలు తీసుకున్నారు. పంచాయతీలకు నిధులు, గ్రామాల్లో రోడ్లు, రైతులకు సాయం, ఉద్యోగాల భర్తీ వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టింది. రాజధాని అమరావతి పనులు మళ్లీ మొదలయ్యాయి.. పోలవరం ప్రాజెక్టుకు మళ్లీ పనులు మొదలయ్యాయి. కూటమి ప్రభుత్వం పంచాయతీల అభివృద్ధికి రూ.990 కోట్ల నిధులు ఇచ్చింది. కూటమి ప్రభుత్వం ఏడాదిలోనే 4 వేల కిలోమీటర్ల రోడ్లు వేసింది.కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో 13,218 గ్రామ పంచాయతీల్లో ఒకేరోజు గ్రామ సభలు నిర్వహించి ప్రపంచ రికార్డు సాధించారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా 20 వేలకు పైగా గ్రామీణ పేదలకు మినీ గోకులాలు నిర్మించారు. పశువుల దాహార్తి తీర్చేందుకు గ్రామాల్లో 20 వేల నీటి తొట్టెలను ఏర్పాటు చేశారు. అనకాపల్లి జిల్లాలో రూ.1.85 లక్షల కోట్లతో ఔఖఅ గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టు, శ్రీసిటీలో రూ.5 వేల కోట్లతో ఒఉ ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ, రూ.65 వేల కోట్లతో రిలయన్స్ కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్లు, అనకాపల్లిలో రూ.1.35 లక్షల కోట్లతో ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్, రామాయపట్నంలో రూ.96,862 కోట్లతో ఃఅఖఒ రిఫైనరీ, రాష్ట్రంలో 175 నియోజకవర్గాల్లో ఓూఓఇ పార్కులు ఏర్పాటు దిశగా అడుగులుపడుతున్నాయి. ఇలా భారీగా పెట్టుబడులు వచ్చాయి.ఎన్డీఏలో టీడీపీ ముఖ్యమైన భాగస్వామిగా ఉండటంతో కేంద్రం రాష్ట్రానికి సహాయం చేస్తోంది. చంద్రబాబు నాయుడు ఈ అవకాశాన్ని రాష్ట్ర అభివృద్ధి కోసం పూర్తిగా ఉపయోగించుకుంటున్నారు. రాజధాని అమరావతికి




రూ.15 వేల కోట్లు, పోలవరం ప్రాజెక్టుకు రూ.12,500 కోట్లు, విశాఖ స్టీల్ ప్లాంట్ కు రూ.11,400 కోట్లు సాధించారు. ఓర్వకల్లు, కొప్పర్తి పారిశ్రామికవాడలకు కేంద్రం రూ.5 వేల కోట్లు ఇచ్చింది.విశాఖకు రైల్వే జోన్ మంజూరు చేయడంతో పాటు నిర్మాణ పనులు మొదలయ్యేలా చూసింది. రూ.72 వేల కోట్ల హైవే ప్రాజెక్టులు, రూ.70 వేల కోట్ల రైల్వే ప్రాజెక్టు పనులకు కేంద్రం అనుమతి ఇచ్చింది. రూ.2245 కోట్లతో అమరావతికి 57 కిలోమీటర్ల రైల్వే లైన్ మంజూరు చేసింది.మిగిలిన పథకాల విషయానికి వస్తే.. దీపం-2 కింద 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తోంది. మత్స్యకారుల ఉపాధిని దెబ్బతీసే 217 జీవో రద్దు చేశారు.. మత్స్యకారుల సేవ పథకం ద్వారా రూ.20 వేల ఆర్థిక సాయం అందించారు. రాష్ట్రవ్యాప్తంగా 203 అన్న క్యాంటీన్లు ప్రారంభించారు.. 21 ప్రధాన దేవాలయాల్లో నిత్య అన్నదాన పథకాన్ని తీసుకొచ్చారు. ఈ నెలలోనే "అన్నదాత సుఖీభవ" పథకాన్ని కూడా అమలు చేయనున్నారు. ఉచిత ఇసుక విధానాన్ని అమలులోకి తెచ్చారు. ఇవాళ "తల్లికి వందనం" నిధులు తల్లుల ఖాతాల్లో జమ చేస్తున్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు పథకం అమలులోకి రానుంది. అంతేకాదు చిష్ట్రజీబిబంజూజూ గవర్నెన్స్ మన మిత్ర ద్వారా 350 రకాల సేవలు అందిస్తున్నారు. దేవాలయాల్లో నాయి బ్రాహ్మణుల వేతనాలను రూ.25 వేలకు పెంపు.. చేనేతలకు ఊూ ఎత్తివేశారు, పవర్ లూమ్స్ కు 500 యూనిట్లు, హ్యాండ్ లూమ్స్ కు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నారు. గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపులు కేటాయించారు.. స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేశారు.వీటితో పాటుగా టీచర్లకు మేలు చేసేలా 117 జీవో రద్దు చేయడంతో పాటు యాప్ ల భారం తగ్గించారు. ఉద్యోగులకు ఏడాది కాలంలో రూ.7500 కోట్లు విడుదల చేశారు. . అంగన్వాడీలు, ఆశాలకు రూ.1.5 లక్షల మేర లాభం చేకూరేలా గ్రాట్యుటీ అమలు చేశారు. పోలీసులకు రూ.213 కోట్ల సరెండర్ లీవుల సొమ్ము విడుదల చేశారు. యువతకు ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్రంలో 5 చోట్ల రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ లు ఏర్పాటు చేస్తున్నారు. విశాఖలో ఎఅూతో ఒప్పందం చేసుకుని స్థలం కేటాయించారు. అమరావతిలో క్వాంటం వ్యాలీకి భూములు కేటాయించారు. ఇలా ఎన్నో పథకాలను అమలు చేస్తున్నారు. ఎలాగైనా 2029 నాటికి అమరావతి, పోలవరం ప్రాజెక్టును ఓ కొలిక్కి తీసుకురావాలని భావిస్తోంది కూటమి ప్రభుత్వం. కేంద్రం సహకారంతో వచ్చే నాలుగేళ్లు అభివృద్ధి, సంక్షేమాన్ని కొనసాగిస్తామంటోంది కూటమి ప్రభుత్వం. ప్రధానంగా కూటమి ప్రభుత్వానికి నిధుల సమస్య వెంటాడుతుండగా.. కేంద్రం సహకారంతో ముందుకు సాగుతామంటున్నారు. ఓ వైపు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ మరో వైపు అభివృద్ధిని కొనసాగించాలంటే అంత ఆషామాషీ కాదు.. వచ్చే నాలుగేళ్లు ఎన్నో సవాళ్లు ఎదురవ్వడం ఖాయమనే చెప్పాలి. మరి చంద్రబాబు తనకు ఉన్న అనుభవంతో ఎలా డీల్ చేస్తారో చూడాలి.

# దసరా నుంచి మెట్రో పనులు షురూ...

**విశాఖపట్టణం- సూర్యవాస్తవం, జూన్ 12**

విశాఖ మెట్రో ప్రాజెక్టులో కీలక ముందడుగు పడింది. ఈ ఏడాది అక్టోబర్‌లో విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టు పనులకు శంకుస్థాపన చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ క్రమంలోనే కీలక ముందడుగు పడింది. ఆసియన్ డెవలప్ మెంట్ బ్యాంక్ అధికారులు, మెట్రో రైలు అధికారులు విశాఖలో పర్యటించారు. మెట్రో స్టేషన్లు ఏర్పాటు చేయాలని భావిస్తున్న ప్రాంతాలను పరిశీలించారు. మూడు కారిడార్లతో 42 స్టేషన్లతో విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని డీపీఆర్ రూపొందించిన సంగతి తెలిసిందే.విశాఖపట్నం మెట్రో రైలు ప్రాజెక్టులో మరో కీలక అడుగు పడింది. విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టు కోసం నిర్దేశించిన ప్రాంతాలను ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ప్రతినిధులు, మెట్రో రైల్ అధికారులు సోమవారం పరిశీలించారు. అనంతరం.. ఏపీ మెట్రో రైలు కార్పొరేషన్ ఎండీ రామకృష్ణారెడ్డి విలేకర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టు గురించి కీలక వివరాలు వెల్లడించారు. విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టును 46.22 కి.మీ మేరకు నిర్మించనున్నట్లు తెలిపారు. విశాఖ మెట్రోలో మొత్తం 42 స్టేషన్లు ఉంటాయని వెల్లడించారు. విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టు మొదటి దశ కోసం రూ.11000 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేస్తున్నట్లు ఏపీ మెట్రో రైలు కార్పొరేషన్ ఎండీ రామకృష్ణారెడ్డి వెల్లడించారు. కొమ్మాది నుంచి కూర్మన్నపాలెం వరకూ.. మెట్రో స్టేషన్ల కోసం నిర్దేశించిన ప్రాంతాలను పరిశీలించినట్లు వెల్లడించారు. మరోవైపు విశాఖ మెట్రో రైలు ప్రాజక్టు నిర్మాణ పనులను అక్టోబర్ నుంచి ప్రారంభించాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. ఏపీ పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఇదే విషయాన్ని ఇటీవల వెల్లడించారు. విశాఖ మెట్రో పనులను అక్టోబరులో ప్రారంభిస్తామని.. డబుల్ డెక్కర్ విధానంలో



నిర్మించేలా డీపీఆర్ రూపొందించినట్లు నారాయణ ఇటీవల వివరించారు. మరోవైపు విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టుకు కన్సల్టెన్సీ నియామకం కోసం.. అమరావతి మెట్రో రైలు కార్పొరేషన్ ఏప్రిల్ నెలాఖరులో బిడ్లను కూడా ఆహ్వానించింది మరోవైపు విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టును మూడు కారిడార్లలో నిర్మించాలని డీపీఆర్ రూపొందించారు.

మొదటి దశలో మూడు కారిడార్లలో ప్రాజెక్టు చేపట్టాలని నిర్ణయించారు. మొత్తం 46.22 కి.మీ. మేరకు 42 స్టేషన్లతో విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టు నిర్మించాలని ప్రతిపాదించారు. విశాఖ స్టీల్ ప్లాంటు-కొమ్మాది కూడలి వరకు ఒక కారిడార్ నిర్మించ నున్నారు. ఈ కారిడార్ 34.40 కి.మీ మేర ఉండనుంది. ఈ కారిడార్‌లో 29 మెట్రోస్టేషన్లు ప్రతిపాదించారు. అలాగే గురుద్వారా నుంచి పాత పోస్టాఫీసు వరకు రెండో కారిడార్ నిర్మించాలని ప్రతిపాదించారు. ఈ కారిడార్‌లో 5.07 కి.మీ.లలో 6 స్టేషన్లు ఉండనున్నాయి. తాటిచెట్లపాలెం - చినవాల్తేరు 6.75 కిలోమీటర్ల మేరకు మూడో కారిడార్ నిర్మించనున్నారు. ఈ కారిడార్‌లో 7 మెట్రో స్టేషన్లు ఉండనున్నాయి.అలాగే విశాఖ మెట్రో ప్రాజెక్టులో ఐదు ఇంటిగ్రేటెడ్ మెట్రో స్టేషన్లు కూడా ఉండనున్నాయి. రెండు, మూడు ప్రాంతాలను కలుపుతూ ఐదు చోట్ల ఈ ఇంటిగ్రేటెడ్ మెట్రో స్టేషన్లు ఏర్పాటు చేయనున్నారు. ఎన్ఏడీ కూడలి, తాటిచెట్లపాలెం, గురుద్వారా కూడలి, మద్దిలపాలెం, హనుమంతువాక కూడలి వద్ద ఈ సమీకృత మెట్రో స్టేషన్లు ఏర్పాటు చేయనున్నారు. ఇక విశాఖపట్నం మెట్రో రైలు ప్రాజెక్టు కోసం కేంద్రం అందించే సహకారంతో పాటుగా.. బ్యాంకుల నుంచి రుణం సేకరించనున్నారు. అందులో భాగంగానే ఏడీబీ ప్రతినిధులు సోమవారం విశాఖలో పర్యటించారు.

## విమాన ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతికరం

- లండన్ వెళుతున్న విమానం కూలిపోవడం ఊహించలేమని పవన్ కల్యాణ్ వ్యాఖ్య
- 242 మందితో వెళుతున్న విమానం టేకాఫ్ అయ్యాక ప్రమాదం
- వైద్య కళాశాల వసతి భవనాలపై కూలడం మహా విషాదమన్న పవన్
- మృతుల కుటుంబాలకు దేశం బాసటగా నిలవాలని పిలుపు

**అమరావతి- సూర్య వాస్తవం, జూన్ 12:** గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో చోటు చేసుకున్న ఘోర విమాన ప్రమాద ఘటనపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటన అత్యంత విషాదకరమని, ఊహించలేనిదని ఆయన గురువారం ఓ ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు.

వివరాల్లోకి వెళితే, అహ్మదాబాద్ నుంచి 242 మందితో లండన్‌కు బయలుదేరిన విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కుప్పకూలిపోయిందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తన ప్రకటనలో పేర్కొన్నారు. ఈ విమానం సమీపంలోని వైద్య కళాశాల వసతిగృహ భవనాలపై కూలిపోవడం పెను విషాదానికి దారితీసిందని ఆయన తెలిపారు. ఇటువంటి దురదృష్టకర సంఘటన జరగడం తనను తీవ్రంగా కలచివేసిందని పవన్ కల్యాణ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతికరం. 242 మందితో లండన్ బయలుదేరిన విమానం... టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కూలిపోవడాన్ని ఊహించలేకున్నాం. వైద్య కళాశాల వసతి భవనాలపై కూలడంతో ఇది ఒక మహా విషాదంగా మిగిలింది" అని పేర్కొన్నారు. ఈ కష్ట సమయంలో ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు యావత్ దేశం అండగా నిలవాల్సిన అవసరం ఉందని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## విమానం కూలిపోయిందన్న వార్త విని షాక్‌కు గురయ్యాను

- విమాన ప్రమాదంపై మంత్రి నారా లోకేశ్ తీవ్ర దిగ్భ్రాంతి
- టేకాఫ్ అయిన కొద్దిసేపటికే విమానం కూలిపోవడంపై తీవ్ర విచారం
- బాధిత కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపిన లోకేశ్
- ప్రభావితమైన వారందరి కోసం ప్రార్థిస్తున్నట్లు వెల్లడి
- సత్వర సహాయక చర్యలు, సమగ్ర దర్యాప్తు జరపాలని అధికారులకు విజ్ఞప్తి

**అమరావతి - సూర్యవాస్తవం, జూన్ 12:** అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిర్ ఇండియా బోయింగ్ డ్రీమ్‌లైనర్ విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే మేఘానీ నగర్ సమీపంలో కుప్పకూలిన ఘటన దేశవ్యాప్తంగా షాక్ కు గురిచేసింది. దీనిపై ఏపీ మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియాలో స్పందించారు. ఈ విమాన దుర్ఘటన తనను తీవ్ర దిగ్భ్రాంతికి, తీవ్ర విచారానికి గురిచేసిందని తెలిపారు. ఈ దురదృష్టకర సంఘటన పట్ల ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. "అహ్మదాబాద్ నుంచి లండన్ వెళుతున్న ఎయిర్ ఇండియా విమానం టేకాఫ్ అయిన కొద్ది నిమిషాలకే కూలిపోయిందన్న వార్త విని షాక్ కు గురయ్యాను. 242 మంది ప్రయాణికులతో వెళుతున్న విమానం మేఘానీ నగర్ సమీపంలో కూలిపోవడం అత్యంత విషాదకరం" అని తెలిపారు. "బాధిత కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. ఈ విపత్తులో ప్రభావితమైన ప్రతి ఒక్కరి కోసం ప్రార్థిస్తున్నాను. వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటున్నాను" అని లోకేశ్ పేర్కొన్నారు. అధికారులు తక్షణమే స్పందించి, వేగంగా సహాయక చర్యలు చేపట్టాలని, బాధితులకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా, ఈ దుర్ఘటనకు గల కారణాలపై సమగ్రమైన దర్యాప్తు జరిపి, వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను కోరుతున్నట్లు నారా లోకేశ్ స్పష్టం చేశారు.

## 20 మంది మెడికోలు మృతి

**గాంధీనగర్ - సూర్యవాస్తవం, జూన్ 12:**

గుజరాత్ లోని అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో చాలా మంది మర ణించారు.. గురువారం మధ్యాహ్నం అహ్మదా బాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి టేకాఫ్ అయిన ఎయిర్ ఇండియా విమానం బోయింగ్ డ్రీమ్‌లైన్ 787.. వెంటనే జనావాసాలపై కుప్ప కూలిపోయింది. అహ్మదాబాద్‌లోని మేఘనినగర్ ప్రాంతంలో ఈ ఘటన జరిగింది. అయితే.. ఎయిర్ ఇండియా విమానం ఃఏ మెడికల్ కాలేజ్ భవనంపై కూలిపోయినట్లు అధికారులు తెలిపారు. దీంతో కాలేజ్ భవనంతోపాటు.. మరో ఇతర భవనంలో కూడా మంటలు చెలరేగాయి.. ఈ ఘటనలో 20 మందికి పైగా మెడికోలు చనిపోయినట్టు సమాచారం.. దీనికి సంబంధించి కచ్చితమైన సమాచారం తెలియాల్సి ఉంది.హాస్పిటల్ హాస్టల్ బిల్డింగ్‌పై విమానం కూలిందని.. రెండు భారీ భవనాల్లో మంటలు చెలరేగాయని అధికారులు వెల్లడించారు. విమానం కూలడంతో భవనాలు నేలమట్టమయ్యాయి.

# మంత్రి అనగాని సత్య ప్రసాద్‌ని కలిసిన మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్



**పామిడి -సూర్య వాస్తవం, జూన్ 12:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవిన్యూ, రిజిస్ట్రేషన్ , స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్‌ని గురువారం రోజున గుంతకల్లు మాజీ శాసనసభ్యులు, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ జితేంద్ర గౌడ్ అమరావతి సచివాలయం లోని మంత్రిని అధికారిక చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో గుత్తి పట్టణ తెదేపా అధ్యక్షులు రవి శంకర్ గౌడ్, గుత్తి మండలం తెదేపా మాజీ ఎంపీపీ వీరభద్రయ్య, గుత్తి మండలం క్లస్టర్ ఇంచార్జి మహమ్మద్ ఆలీ, గుంతకల్లు నియోజక వర్గం తెదేపా రైతు కమిటీ అధ్యక్షులు మల్లికార్జున, బసినేపల్లి తెదేపా నాయకులు, శివారెడ్డి, రామాంజనేయులు, మోహన్ గౌడ్, తన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులు నింగి నుంచి నిఘా ......





**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూన్ 12:** ఆయా సబ్ డివిజనల్ పోలీసు అధికారుల ఆధ్వర్యంలో సంబంధిత సిఐ, ఎస్ఐల సమక్షంలో డ్రోన్ల ద్వారా శివారు ప్రాంతాలు, నిర్మానుష్యమైన ప్రదేశాల్లో క్షుణ్ణంగా డ్రోన్ల ద్వారా పరిశీలించారు. పట్టణాల సమీప ప్రాంతాలలో ప్రత్యేక దృష్టి సారించి ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా అడ్డుకట్టు వేస్తున్నారు పోలీసులు. పేకాట, చైన్ స్నాచింగ్, బహిరంగ ప్రదేశాల్లో మద్యం, గంజాయి తాగేవారిపై నిఘా వేసి చర్యలు తీసుకుంటున్నారు. అంతేకాకుండా... ఎన్ఫోర్స్‌మెంటు వర్క్‌లో భాగంగా ఓవర్ స్పీడ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, త్రిబుల్ డ్రైవింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్‌లను గుర్తించి ఫైన్లు విధిస్తున్నారు.

# పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తే చర్యలు తప్పవు : ఎస్పీ



**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూన్ 12:**

అనంతపురం జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు.... జిల్లా వ్యాప్తంగా ఆయా పోలీసులు వారి పరిధుల్లో విస్తృతంగా వాహనాలు తనిఖీలు చేపట్టారు. పరిమితికి మించి ప్రయాణికులను ఆటోలలో తరలిస్తే చర్యలు తప్పవని సూచించారు. ద్విచక్రవాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని...సెల్‌ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవ్‌లకు దూరంగా ఉండాలని సూచించారు. మైనర్లు వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. కావున తల్లిదండ్రులు వారిపై నిఘా ఉంచి మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని తెలియజేశారు. అతివేగం, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, ఓవర్‌లోడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, ఆటో సైడ్ సిట్టింగ్, డెఫెక్టివ్ నంబర్ ప్లేట్స్, అనధికార పార్కింగ్ మొదలైన ఉల్లంఘనలకు జరిమానాలు విధించారు.

# అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత




**నాయుడుపేట-సూర్య వాస్తవం, జూన్ 12:**

నాయుడుపేట పట్టణంలోని పాత శివాలయం వీధిలో ఉంటున్న కంప రమేష్ ఇంటి వద్ద నుండి అక్రమంగా తరలిస్తున్న 40 బస్తాలు రేషన్ బియ్యం స్థానిక పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న వాహనాన్ని స్వాధీనం చేసుకుని, రమేష్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# రూ 251 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం

- పార్టీ కోసం పని చేసే కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుంది
- గత ప్రభుత్వం రాష్ట్రాన్ని 10 లక్షల 50 వేల కోట్ల అప్పుల పిలోకి నెట్టివేసింది
- విజన్ గల నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- తన ప్రతిభతో గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు కడుతూనే రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నారు.
- డబల్ ఇంజన్ సర్కార్ కేంద్రం రాష్ట్రంలో మంచి ఫలితాలు సాధిస్తుంది
- కూటమి సర్కారులో ఉంటున్నందువల్ల ప్రధాని నరేంద్ర మోడీ పోలవరం ప్రాజెక్టు, అమరావతి నిర్మాణాలకు పూర్తి సహకారం అందిస్తున్నారు.
- ఈ రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు జీవించి ఉన్నంత వరకు ఆయనే ముఖ్యమంత్రి..
- సూళ్లూరుపేట నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జి మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం



**నాయుడుపేట- సూర్య వాస్తవం, జూన్ 12:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ల సహకారంతో సూళ్ళూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ నియోజకవర్గంలో ఏడాది కాలంలో 251 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టారని మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం అన్నారు. కూటమి సర్కార్ ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా గురువారం నాయుడుపేట పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నెలవల సుబ్రహ్మణ్యం భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలు,నాయకులకు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ నియోజకవర్గంలో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని తెలియజేశారు.

సూళ్లూరుపేట నియోజకవర్గంలో కార్యకర్తల కష్టం,నాయకులకు కృషితో తన కుమార్తె డాక్టర్ నెలవల విజయశ్రీ ని ఎమ్మెల్యేగా గెలిపించిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ కోసం పని చేసే కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని ఆయన అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని 10 లక్షల 50 వేల కోట్ల రూపాయల అప్పుల ఊపిలోకి నెట్టివేసిందని అన్నారు. విజన్ గల నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన ప్రతిభతో గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు కడుతూనే రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నారని తెలియజేశారు. డబల్ ఇంజన్ సర్కార్ కేంద్రం రాష్ట్రంలో మంచి ఫలితాలు సాధిస్తుందని తెలిపారు. కూటమి సర్కారులో ఉంటున్నందువల్ల ప్రధాని నరేంద్ర మోడీ పోలవరం ప్రాజెక్టు,అమరావతి నిర్మాణాలకు పూర్తి సహకారం అందిస్తున్నారని తెలిపారు. చంద్రబాబు నాయుడు జీవించి ఉన్నంత వరకు ఆయనే ముఖ్యమంత్రిగా ఉండాలని ఆకాంక్షించారు.

రాజారెడ్డి రాజ్యాంగంలో రాక్షస పాలనను అంతమొందించేందుకు కూటమి నాయకులు ఎనలేని కృషిచేసి కూటమి పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారని అన్నారు. ఏడాది పాలనలో అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా పరిపాలన సాగిస్తున్న ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కే దక్కుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ ఏఎంసీ చైర్మన్ శిరసనం భేటీ విజయ్ భాస్కర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పట్టణ టిడిపి అధ్యక్షులు షేక్ రఫీ,జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఉయ్యాల ప్రవీణ్,పెళ్లకూరు మండల టిడిపి అధ్యక్షులు సంచి కృష్ణయ్య,ఓజలి మండల టిడిపి అధ్యక్షులు జి విజయకుమార్ నాయుడు,శ్రీ పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ నానబాల సుబ్బారావు,తెలుగుదేశం పార్టీ నాయకులు పెసల కిషోర్ బాబు, పల్లేటి రమణయ్య,గూడూరు సుధీర్ రెడ్డి,అవధానం సుధీర్, కాపులూరు చక్రపాణి,మొండెం బాబు,చెందేటి సుజాత,తుపాకుల కన్నెమ్మ,పలువురు నాయకులు పాల్గొన్నారు.

# పత్తికొండలో టీడీపీ విజయోత్సవర్యాలీ





**పత్తికొండ టౌన్ - సూర్య వాస్తవం, జూన్ 12 :**


పత్తికొండ పట్టణంలో కూటమి ప్రభుత్వం అఖండ విజయం సాధించి ఏడాది పూర్తయిన సందర్భంగా పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక టిడిపి కార్యాలయం నుండి నాలుగు స్తంభాల సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తుగ్గలి నాగేంద్ర, బత్తిన లోకనాథ్, మద్దికేర ధనుంజయ ,క్రిష్ణగిరి వెంకట్ నాయుడు, కడవల సుధాకర్ ,మార్కెట్ యార్డ్ చైర్మన్ ఆలంకొండ నబి మాట్లాడుతూ టిడిపికి బలమైన కేడర్, కార్యకర్తల కృషి వల్లే గత ఎన్నికల్లో విజయం సాధించిందన్నారు. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లుగా టీడీపీ కార్యకర్తలను పలురకాలుగా ఇబ్బందులు పెట్టినా కార్యకర్తలు పార్టీని వీడకుండా అన్నివర్గాల వారిని వేధిస్తున్న జగన్ ప్రభుత్వాన్ని కూల్చారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలంలోనే సూపర్ సిక్స్ పథకాలను 80 శాతం అమలు చేశామన్నారు.

రెండువేల పెన్షన్‌ను నాలుగు వేలకు పెంచామని అలాగే సంవత్సరానికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశామన్నారు. గురువారం నాడు తల్లికి వందనం పథకాన్ని విడుదల చేస్తున్నామన్నారు. ఎంతమంది పిల్లలు ఉంటే అంతమంది పిల్లలకు పథకాన్ని అందజేసిన ఘనత మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ది అన్నారు. ఈనెల 21వ తేదీన అన్నదాత సుఖీభవ పథకాన్ని రైతులకు అందజేస్తున్నామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ఆగస్టు నెలలో ప్రవేశపెట్టి నూరు శాతం హామీలను అమలు చేస్తామన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో పాటు అభివృద్ధిలో రాష్ట్ర ప్రభుత్వం దూసుకుపోతుందన్నారు. అభివృద్ధి సంక్షేమం తో రాష్ట్రం అగ్రస్థానంలో ఉంటే వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి శవ రాజకీయాలు చేస్తున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ నాయకులు, జిల్లా కమిటీ నాయకులు, నియోజకవర్గ కమిటీ నాయకులు, మండల కమిటీ నాయకులు, గ్రామ కమిటీ నాయకులు, క్లస్టర్ యూనిట్ బూత్ సభ్యులు, యువత, ప్రజా పతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతు సేవ కేంద్రంలో గొర్రెలు, మేకలకు

# నీలి నాలుక వ్యాధి నిరోధక టీకాలపై అవగాహన

**- డాక్టర్ షేక్ అబ్దుల్ రహీం**



**హిందూపురం రూరల్ - సూర్యవాస్తవం జూన్ 12:** బేవినాహళ్లి రైతు సేవ కేంద్రంలో సన్నజీవాల పెంపకం రైతులకు నీలి నాలుక వ్యాధి టీకాల ప్రాముఖ్యత గురించి అవగాహన సమావేశం జరిగింది సమావేశంలో పశు వైద్య సహాయకులు డాక్టర్ షేక్ అబ్దుల్ రహీం మాట్లాడుతూ ఈ వ్యాధి గొర్రెలలో ఎక్కువగా కనిపిస్తుంది కొన్ని సందర్భాల్లో మేకలు,ఇతర పశువులలో కూడా ఇది బలహీనంగా ప్రభావితం చేస్తుందని ఇది ఒక వైరల్ వ్యాధి బ్లూ తొంగ్ వైరస్ వల్ల కలుగుతుందని ఈ వైరస్ కులీ కాయిడీస్ మీడ్జెస్ (చిన్న తేలు వంటి దోమలు) వలన వ్యాప్తి చెందుతుందని నాలుక నీలం రంగులోకి మారడంనోరు ముక్కు కాళ్ళ వద్ద వాపుమడిమలు నొప్పితో ఉబ్బిపోతాయినోటిలో గాయాలు లాలాజలం అధికంగా రావడంమేత తినకపోవడం బరువు తగ్గడం ,గర్భిణీ మేతల్లో గర్భస్రావాలు జ్వరం,కొన్నిసార్లు మరణం కూడా సంభవిస్థాయి నీలి నాలుక వైరస్ తీవ్రమైనదిగా ఉండే క్రమంలో వ్యాధి వల్ల మరణాలు సంభవించవచ్చు వ్యాక్సిన్ దీనిని తడిమేస్తుంది. ఈ వ్యాధి ఒక గొర్రె నుంచి మరోకదానికి వ్యాప్తి చెందకుండా అడ్డుకుంటుంది. గొర్రెల మృతితో రైతులకు వచ్చే ఆర్థిక నష్టాన్ని నివారిస్తుందని వ్యాధి రహిత జంతువులు మంచి బరువు గొర్రె పేగులు పాల ఉత్పత్తిని సాధారణంగా వర్షాకాలం ప్రారంభానికి ముందే వ్యాక్సిన్ వేయించాలని ఎందుకంటే వైరస్ వ్యాప్తి ఎక్కువగా వర్షాకాలంలోనే జరుగుతుందని ఒకసారి వ్యాక్సిన్ ఇచ్చిన పశువుకు 1 సంవత్సరం వరకు రక్షణ ఉంటుంది. ప్రతి సంవత్సరం పునరావృతం చేయడం మంచిదన్నారు. ఈవ్యాధి వ్యాప్తి చెందిన సమయంలో గొర్రెలను తేమగల ప్రదేశాల నుంచి దూరంగా ఉంచాలనితేలు నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలని అనుమానాస్పద లక్షణాలు కనిపించిన వెంటనే స్థానిక రైతు సేవ కేంద్రం పశు వైద్య సహాయకుడిని సంప్రదించాలన్నారు కార్యక్రమంలో గ్రామ రైతులు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## హనుమంత వాహనంపై

# శ్రీరామావతారంలో ప్రసన్న వేంకటేశ్వరుడు






**తిరుపతి(టీటీడీ)– సూర్య వాస్తవం, జూన్ 12 :**
అప్పలాయగుంట శ్రీప్రసన్న వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం 8.00 గం.లకు లకు శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి వారు హనుమంత వాహనంపై శ్రీ రామావతారం అలంకారంలో శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి భక్తులను అనుగ్రహించారు. ఉదయం 08.00 గంటలకు హనుమంత వాహనసేవ ప్రారంభమైంది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం 3– 4 గంటల మధ్య పుణ్యాహం, వసంతోత్సవం నిర్వహించారు. రాత్రి 7.00 గం.లకు గజ వాహనంపై శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి భక్తులను అనుగ్రహించనున్నారు. వాహన సేవలో టిటిడి డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ శ్రీవాణి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్, అర్చకులు, శ్రీవారి సేవకులు, భక్తులు పాల్గొన్నారు.




# విధ్వంసం నుంచి అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నాం

- గన్నవరంలో జరిగిన సుపరిపాలనకు ఏడాది కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి
- ఏడాది కాలంలోనే 7లక్షల కోట్ల పెట్టుబడులు, 7లక్షల ఉద్యోగులు తీసుకొచ్చారు
- ఇంకా నాలుగేళ్ల టైం ఉంది.. మరింత అభివృద్ధి చూస్తారు
- మా లాంటి కొత్త వారిని సీఎం చంద్రబాబు ప్రోత్సహిస్తున్నారు : ఎమ్మెల్యే దగ్గుపాటి



**అనంతపురం క్రైం – సూర్య వాస్తవం, జూన్ 12:**
గత ఐదేళ్లలో జరిగిన విధ్వంసం నుంచి కోలుకుని ఈ ఏడాది కాలంలో అభివృద్ధి వైపుకు అడుగులు పడ్డాయని అనంత పురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తైన సందర్భంగా గన్నవరంలో జరిగిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆధ్వర్యంలో విజయవాడ రూరల్ టిడిపి కార్యాలయంలో నిర్వహించిన "సుపరిపాలనకు ఏడాది" కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, చిత్తూరు ఎమ్మెల్యే జగన్మోహన్, ఇతర నాయకులతో కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. నగరంలో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గత ఐదేళ్లలో అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసినప్పటికీ ఏడాది కాలంలోనే సీఎం చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పింఛన్లు పెంచి ఆ వ్యవస్థను మరింత బలోపేతం చేశారన్నారు. ఇవాళ తల్లికి వందనం కింద 8,745 కోట్ల రూపాయలు తల్లుల ఖాతాలో జమ చేశారన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ఉంటుందన్నారు.



సూపర్ సిక్స్ హామీలన్నీ ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వెళ్తున్నారన్నారు. ఏడాది కాలంలోనే 7 లక్షల కోట్ల పెట్టుబడులు, 7 లక్షల ఉద్యోగాలు తీసుకొచ్చారన్నారు. ఇదంతా మంత్రి నారా లోకేష్ చొరవ వలనే జరిగిందన్నారు. వచ్చే నాలుగేళ్లలో కచ్చితంగా 25 లక్షల ఉద్యోగాలు కల్పిస్తారన్నారు. గత ఐదేళ్లలో పోలవరం ప్రాజెక్టు విషయంలో ఒక అడుగు కూడా ముందుకు పడలేదని.. కానీ ఈ ఏడాది కాలంలో ఎంతో పురోగతి కనిపించిందన్నారు. 2027లో పోలవరం పూర్తిచేసి నీరు అందిస్తానన్నారు.

హంద్రీనీవా కాలువను 4500 కోట్లతో వెడల్పు చేసి హిందూపురం, కుప్పం వంటి ప్రాంతాలకు కూడా తాగునీరు అందించే ప్రయత్నం జరుగుతోందన్నారు. ఐదేళ్ల వినాశనం నుంచి ప్రజలు ఇప్పుడిప్పుడే కోలు కుంటున్నారని... ఇంకా నాలుగేళ్ల సమయం ఉందని.. మరింత అభివృద్ధి చూస్తారన్నారు. మాలాంటి కొత్తగా వచ్చిన ఎమ్మెల్యేలను ముఖ్యమంత్రి చంద్ర బాబు ఎంతో ప్రోత్సహిస్తున్నారని దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

# సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీ




**చెన్నూరు–సూర్య వాస్తవం, జూన్ 12:**
జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీ పాఠశాల పునఃప్రారంభం గురువారం అంగరంగ వైభవంగా పండుగ వాతావరణంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు, ఎస్ఎస్ఏ ఏపీసి నిత్యానంద రాజు మండల అధికారులు పాల్గొని విద్యార్థులకు కిట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎస్ఏ ఎపిసి నిత్యానంద రాజు, ఎంపీడీవో కిరణ్ మోహన్ రావులు మాట్లాడుతూ, ఈ విద్యా సంవత్సరం పునః ప్రారంభం రోజునే కూటమి ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన పాఠ్య పుస్తకాలు చాలా చక్కగా ఉన్నాయని వీటిని ప్రతి విద్యార్థి ఒక భగవద్గీతల ఒక ఖురాన్ల, ఒక బైబిల్ తో సమానంగా భావించి వాటిని చక్కగా వినియోగించుకుని మరింత శ్రద్ధగా చదువు కోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఇష్టంగా చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని, తన తల్లిదండ్రులకు విద్య నేర్పిన గురువులకు మంచి పేరు తీసుకొచ్చి చదివిన పాఠశాలకు మంచి గౌరవం తీసుకు రావాలని ఆయన విద్యార్థులను కోరారు. గత సంవత్సరం మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించడమే కాకుండా, కన్న తల్లి దండ్రులకు విద్యను నేర్పిన ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావడం జరిగిందని ఇలాగే విద్యార్థులు బాగా చదివి మంచి ఫలితాలు సాధించాలని ఆయన విద్యార్థులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఏ ఏపీసి నిత్యానంద రాజు, తాసిల్దార్ సరస్వతి, ఎంఈఓ2 సునీత, ఏఎంఓ వీరేంద్ర, విశ్వనాథరెడ్డి, రమణమూర్తి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రత్నాదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.



# అన్న క్యాంటీన్లలో నాణ్యమైన ఆహారం అందించండి


**- తిరుపతి మున్సిపల్ కమిషనర్ ఎన్.మౌర్య**



**తిరుపతి (నగరం) – సూర్య వాస్తవం, జూన్ 12:** అన్న క్యాంటీన్లలో ఒక నిర్దిష్టమైన సమయంలో నాణ్యమైన ఆహారం ప్రజలకు అందించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య నిర్వాహకులను ఆదేశించారు. గురువారం ఉదయం నగరంలోని ఎమ్మార్ పల్లిలోని అన్న క్యాంటీన్, రవీంద్ర నగర్, కేశవాయనగుంట, ఎమ్మార్ పల్లి టిటిడి ప్లాట్స్ వద్ద ప్రజల నుండి వచ్చిన సమస్యలను, జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అన్నా క్యాంటీన్లలో ఒక నిర్దిష్ట సమయంలో ఆహార పదార్థాలను అందించాలని అన్నారు. క్యాంటీన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. రవీంద్ర నగర్, కేశవాయనగుంట, ఎమ్మార్ పల్లి టిటిడి ప్లాట్స్ వద్ద పారిశుద్ధ్య పనులను మెరుగ్గా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. డ్రైనేజీ కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని అన్నారు. చెత్తను రోడ్లపైన, కాలువల్లో వేయవద్దని ప్రజలకు సూచించారు. అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజనీర్ తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ. మహేష్, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య తదితరులు ఉన్నారు.

# టీటీడీకి రూ.10 లక్షలు విరాళం

**తిరుమల – సూర్య వాస్తవం, జూన్ 12:** నాయుడుపేటకు చెందిన పోతిరెడ్డి లోకేష్ అనే



భక్తుడు టీటీడీ శ్రీవేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు గురువారం రూ.10 లక్షల విరాళాన్ని అందించారు. దాత తరఫున ఆయన ప్రతినిధి రాఘవేంద్ర తిరుమలలోని టీటీడీ అదనపు ఈవో కార్యాలయంలో అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరికి కదిరి శాసన సభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ చేతుల మీదుగా విరాళం డీడీని అందజేశారు.

# తిరుమలకు వెళ్లేటప్పుడు వాహనాలను అప్రమత్తంగా నడపాలి



**తిరుమల – సూర్య వాస్తవం, జూన్ 12 :** తిరుమలకు రాకపోకలు సాగించే కనుమ దారులలో (ఘాట్ రోడ్డులలో) బీ.టీ రోడ్డు పనులు వేగంగా సాగుతున్నాయి. ఈ నేప థ్యంలో వాహనదారులు మరింత అప్రమత్తంగా వాహనాలను నడపాలని టిటిడి విజ్ఞప్తి చేస్తోంది. శ్రీవారి భక్తులకు అసౌకర్యం కలగకుండా ఉండాలనే ఉద్దేశంతో ఘాట్ రోడ్డును మూసివేయకుండా నిర్దేశించిన సమయంలో మరమ్మతు పనులను పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టింది. కనుక, భక్తులు తమ తిరుమల ప్రయాణాన్ని ప్రణాళిక బద్ధంగా మార్చుకుని కనీసం గంట సమయం ముందుగా ప్రారంభించాలని టిటిడి కోరుతోంది. మరమ్మతుల కారణంగా వాహనదారులు నెమ్మదిగా అక్కడక్కడా కొద్ది సేపు ఆగుతూ ప్రయాణించాల్సి ఉంటుందనే విషయాన్ని భక్తులు గమనించగలరు. భక్తులు మరింత సులభంగా, సౌకర్యంగా ప్రయాణించేందుకు ఈ మరమ్మతు పనులను టిటిడి చేపట్టింది. ఈ నేపథ్యంలో భక్తులు రేణిగుంట విమానాశ్రయం, తిరుపతి రైల్వేస్టేషన్, ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతాల నుండి తిరుమల విచ్చేసే వాహనదారులు ముందస్తుగా ప్రయాణ ఏర్పాట్లు చేసుకోవాలని టిటిడి సూచిస్తోంది. మరమ్మతు పనులను పూర్తి చేయడానికి టిటిడిలోని ప్రతి విభాగం అప్రమత్తంగా ఏర్పాట్లు చేపట్టింది. ఈ అంశాలను దృష్టిలో ఉంచుకుని వాహనదారులు తిరుమల చేరుకోవాలని టిటిడి విజ్ఞప్తి చేశారు. నిర్దేశించిన సమయంలో పనులు పూర్తి కావడానికి భక్తులు, వాహదారులు సహకరించాలని టిటిడి కోరుతోంది. అత్యవసర సేవలకు టిటిడి టోల్ ఫ్రీ నెంబర్ 155257 కు సంప్రదించండి.

# ఘనంగా రెండో విడత ఉచిత తులసి మొక్కల పంపిణీ

## - సీతారామాంజనేయ దేవస్థానం ఆలయ ధర్మకర్త ఆళ్లగడ్డ రాము



**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూన్ 12:** ప్రతి ఇంట ఉచిత తులసి మొక్కల కార్యక్రమంలో భాగంగా రెండో విడత 511 మొక్కలను స్థానిక శ్రీనివాస్ నగర్‌లో గల సీతారామాంజనేయ దేవస్థానంలో గురువారం నాడు దాత హనుమంతు సాయసకారాలతో శ్రీవారి సేవకుల సమక్షంలో భక్తులందరికీ ఉచితంగా పంచి పెట్టర. ఈ కార్యక్రమంలో సీతారామాంజనేయ దేవస్థానం ఆలయ ధర్మకర్త ఆళ్లగడ్డ రాము మాట్లాడుతూ..... ఉదయం నుంచి వర్షం కురుస్తున్న భక్తులు తులసి మొక్కలు తీసుకెళ్లడం చాలా సంతోషమనీ రాబోయే రోజుల్లో కూడా ప్రతి ఇంటికి ఒక తులసి మొక్కను ఇవ్వాలని సంకల్పంతో దాత హనుమంతు , శ్రీవారి సేవకులు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు..ఈ కార్యక్రమంలో ప్రసాద్, అనిల్ ,నాగరాజు, సురేష్, శివ ,శ్రీనివాస్, ప్రకాష్, ముఖేష్ , రామాలయం కమిటీ రాంప్రసాద్, రామ్మూర్తి, మహేంద్ర ని సంప్రదించవచ్చునని ఆయన తెలిపారు.

# శ్రీవారి సేవలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి..

**తిరుమల- సూర్య వాస్తవం, జూన్ 12:** ఆగస్ట్ నెల నుంచి మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పిస్తామన్నారు ఏపీ రోడ్డు రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి. గురువారం ఉదయం విఐపీ విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేద పండితుల వేద ఆశీర్వచనం అందించగా ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయం వెలుపల మంత్రి మీడియాతో మాట్లాడుతూ... స్వామివారిని దర్శిచుకోవటం చాలా సంతోషంగా ఉందని?. కూటమి ప్రభుత్వం ఏర్పడి.. చంద్రబాబు నాయుడు గారు నాలుగవ సారి ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేసి సంవత్సరం పూర్తయిందన్నారు. శ్రీవారి ఆశీస్సులు ఏపీ ప్రభుత్వం, ప్రజలపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. రాబోయే నలుగు సనీవత్సరాలలో సూపర్ సిక్స్ పదకాలన్ని పూర్తి స్థాయిలో అమలు చేస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తినా సందర్బంగా ఆడబిడ్డ నిది 15000 రూపయలు ఈరోజు లాంఛనంగా ప్రారంభిస్తున్నామన్నారు.

# విమాన ప్రమాదంపై మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య సంతాపం



**నాయుడుపేట-సూర్య వాస్తవం, జూన్ 12:** అహ్మదాబాద్ ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం బాధాకరమని సూళ్లూరుపేట మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త కిలివేటి సంజీవయ్య అన్నారు. గురువారం నాయుడుపేట పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద వైసిపి నాయకులతో కలిపి సంతాపం తెలిపారు.లిమృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబీకుల దుఃఖాన్ని ఊహించడం కష్టమని.. అందరికీ తట్టుకునే బలాన్ని, ధైర్యం ఇవ్వాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు కిలివేటి సంజీవయ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు తంబి రెడ్డి సుబ్రమణ్యం రెడ్డి. వైసీపీ పట్టణ అధ్యక్షుడు కలికి మాధవరెడ్డి. నాయుడుపేట మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక. మాజీ ఏఎంసీ చైర్మన్ తంబి రెడ్డి జనార్దన్ రెడ్డి. వైసిపి మండల అధ్యక్షుడు ఓట్టూరు కిషోర్ యాదవ్. ఎంపీపీ కురుగొండ్ల ధనలక్ష్మి. మున్సిపల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి. మైనారిటీ జిల్లా అధ్యక్షుడు భావన్. వైసిపి నాయకులు పేర్నాటి రాహుల్. తదితర వైసిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొన్నారు.

# మదనపల్లి తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన కె. కిషోర్ కుమార్ రెడ్డి

## - ప్రజలకు సకాలంలో, సత్వర సేవలను అందించేలా కృషి చేస్తాం




**మదనపల్లి -సూర్య వాస్తవం, జూన్ 12:** మదనపల్లి తహసిల్దార్‌గా కె. కిషోర్ కుమా ర్ రెడ్డి గురువారం బాధ్యతలు చేపట్టారు. కడప జిల్లా వీరపనయని పల్లి మండలం తహసీల్దార్‌గా పని చేస్తూ, బదిలీ పైన మదనపల్లికి రావడం జరిగింది. మదనపల్లి తహసిల్దార్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న ధనుంజయలు కురబలకోట మండలానికి బదిలీపై వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా మదనపల్లి తహసీల్దార్ కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యలను జాప్యం లేకుండా పరిష్కరించ డానికి తమ వంతు ప్రయత్నం చేస్తామని స్పష్టం చేశారు. ప్రజలకు సకాలంలో, సత్వర సేవలను అందించే విధంగా ఇబ్బంది అందరితో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతామని పేర్కొన్నారు.గతంలో పనిచేసిన అనుభవంతో ప్రజలకు మరింత నాణ్యమైన సేవలు అందించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు.

# కలెక్టర్ సారూ... స్పందించండి..

**చెరువును మింగేసిన అనకొండ**

- చెరువు కబ్జాపై సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన ఆయకట్టు రైతులు..
- క్వారీ వ్యర్థాల రాళ్లతో చెరువును పూడుస్తున్నా పట్టించుకోని రెవెన్యూ, ఇరిగేషన్..
- అధికారుల తీరుపై విస్మయం వ్యక్తం చేస్తున్న ఆయకట్టు రైతులు
- చెరువులో రోడ్లు, భవనాల నిర్మాణం చేసినా డబ్బుకు దాసోహంగా మారి చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం





**మదనపల్లె- సూర్య వాస్తవం, జూన్ 12:** అన్నమయ్య జిల్లాలోని మదనపల్లె మండలం, పోతబోలు గ్రామం, ఆరోగ్యవరం సమీపంలోని సూరయ్యగారి చెరువును అక్కడి క్వారీ నిర్వా హకుడు జబ్బల శ్రీనివాసులు కబ్జా చేసి, అందులో క్వారీ రాళ్లను నింపి చెరువును పూడ్చి, రోడ్లు, అక్రమ కట్టడాలు చేపట్టాడని గ్రామానికి చెందిన ఆయకట్టు రైతులు సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ కు ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన పోతపోలు గ్రామ సర్వేయర్ గురువారం ఉదయం సర్వే నిర్వహించగా ఒక సర్వే నెంబర్లోనే ఒకటన్నర ఎకరాకు పైగా చెరువు కబ్జా జరిగినట్లు తేల్చినట్లు రైతులు ఆరోపించారు. అలాగే బసినికొండ, కొండామరిపల్లె గ్రామాల సర్వే నెంబర్ల నుంచి చెరువును కొలతలు తీస్తే మరో 2 లేదా 4 ఎకరాల చెరువు కబ్జా బయటపడే అవకాశం ఉందని గ్రామస్తులు తెలిపారు. జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న ఈ క్వారీ నిర్వాహకుడు రూ.కోట్ల విలువైన భూమి కబ్జా చేసిన కిమ్మనని పరిస్థితి నెలకొంది. ఒక పేదోడు తలదాచు కోవడానికి ఇల్లు కట్టు కుందామని కుంట భూమిని కబ్జా చేస్తే చాలు ఆఘ మేఘాలపైన విఆర్ఓ, మండల సర్వేయర్, సచివాలయ సర్వేయర్, సచివాలయం వీఆర్వో లు వాలిపోతారు. ఎన్ని రకాలుగా కావాలంటే అన్ని రకాలుగా భయభ్రాంతులకు గురిచేస్తారు. రాజీ కుదిరితే కాసులకు కక్కుర్తి పడి వదిలేస్తారు. ఆ పేదోడు డబ్బు ఇవ్వలేకపోతే భూమిని స్వాధీనం చేసుకున్నామని హెచ్చరిక బోర్డులు నాటి.. ఏదో సాధించేసాం.. ఎన్నో కోట్ల భూమిని స్వాధీనం చేసుకునేసాం అని ఫోజులిచ్చి పేపర్లలో రాయిస్తారు. మరి ఏళ్ల తరబడి ఈ అనకొండ వందల కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమిని చెరువులను, పట్టణానికి కూతవేటు దూరంలో యదేచ్ఛగా కబ్జాలు చేస్తుంటే వీఆర్వోలు, సర్వేయర్లు, సచివాలయ ఉద్యోగులకు కనబడలేదా అని రెవిన్యూ అధికారుల తీరుపై గ్రామస్తులు మండి పడుతున్నారు. అబాసుపాలు కాకముందే ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులతో పాటు కలెక్టర్ స్పందించి ఈ అనకొండ కబ్జా చేసిన చెరువుకు విముక్తి కల్పించి, ప్రభుత్వ భూమిని పరిరక్షించాల్సి ఉందని కోరుతున్నారు.

# రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయం

- ఏడాది పాలన విజయోత్సవ సభలో కూటమి నాయకులు వెల్లడి
- టిడిపి, జనసేన, బిజెపి మైత్రి ఏపీ రాష్ట్ర భవిష్యత్తు



**మదనపల్లి - సూర్య వాస్తవం, జూన్ 12:** రాష్ట్ర అభివృద్ధి,ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి పాలన సాగుతోందని టిడిపి, జనసేన, బిజెపి నాయకులు స్పష్టం చేశారు.ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయిన సందర్భంగా మాజీ సైనికుల సంక్షేమ సంఘం డివిజన్ అధ్యక్షుడు కంచర్ల శ్రీనివాసులు నాయుడు కుమారుడు నారా లోకేష్ యువసేన వ్యవస్థాపకుడు కంచర్ల చింటూ ఆధ్వర్యంలో విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టౌన్ బ్యాంక్ ఛైర్మన్ నాదెండ్ల విద్యాసాగర్, జనసేన రాయలసీమ కో-కన్వీనర్ రామదాస్ చౌదరి, రాజంపేట పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేష్, బిజెపి సీనియర్ నాయకులు చల్లపల్లి నరసింహారెడ్డి, జోళపాలెం దేవేంద్ర (చిన్న), జనసేన పార్టీ నాయకులు జంగాల శివరాం రాయల్, బీజేవైఎం నాయకులు బండి ఆనంద్, బిజెపి మండల అధ్యక్షులు వెంకటరమణారెడ్డి, కంచర్ల బాబి,మదనపల్లి డివిజన్ మాజీ సైనికుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసులు నాయుడు, ప్రకాష్, హేమంత్ చౌదరి, సోమశేఖర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్.జె.వెంకటేష్ మాట్లాడుతూ ఏపీలో అరాచక పాలనకు తెరదించి నేటికి ఏడాది అయిందన్నారు.గత ఐదేళ్ల వైసీపీ పాలనలో వారి అరాచకాలకు ప్రజలు భయభ్రాంతులకు గురయ్యే వారన్నారు.వారి దాడులు,దౌర్జన్యాలు ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయించే వారన్నారు.2024 లో ఏపీ ప్రజలు చారిత్రాత్మక తీర్పు నిచ్చారన్నారు. ఏపీలో ఏడాది పాలన అద్భుతంగా సాగిందని సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమన్వయంతో పనిచేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ఇందుకు ప్రధాని మోడీ సంపూర్ణ సహకారం అందిస్తున్నారని కొనియాడారు. ఎన్నికల ముందు చెప్పినట్లుగానే సూపర్ సిక్స్ హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తున్నారన్నారు. మూడు పార్టీల మైత్రి మున్ముందు మరింత బలపడుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.సీఎం చంద్రబాబు సారథ్యంలో ఆంధ్రప్రదేశ్,ఎమ్మెల్యే షాజహాన్ నేతృత్వంలో మదనపల్లి నియోజకవర్గం అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయని ఆయన కితాబునిచ్చారు. అనంతరం జనసేన రాయలసీమ కో-కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో కూటమికి కెప్టెనుగా నారా సీఎం చంద్రబాబు నాయుడు వ్యవహరించగా ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ సాధించాడని ప్రశంసించారు.2019లో మాజీ సీఎం స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి తనయుడిగా జగన్మోహన్ రెడ్డికి ఒక అవకాశం ఇచ్చారని,2024లో అరాచకాలను భరించలేక ఓటమికి బ్రహ్మరథం పట్టారని తెలిపారు.వైసీపీ కబంధ హస్తాల నుండి ఏపీ చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ప్రధాని నరేంద్ర మోడీని ఏకతాటిపైకి తీసుకురావడంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ క్రియాశీలక పాత్ర పోషించారన్నారు.అనంతరం బిజెపి సీనియర్ నేత చల్లపల్లి నరసింహారెడ్డి మాట్లాడుతూ ఏపీ అభివృద్ధికి కేంద్ర సంపూర్ణ సహకారం అందిస్తోందన్నారు. కూటమి పాలనతో వికసిత్ ఆంధ్రప్రదేశ్ దిశగా అడుగులు పడుతున్నా యన్నారు.అనంతరం యువసేన వ్యవస్థాపకుడు కంచర్ల చింటూ మాట్లాడుతూ కూటమి పార్టీలలో అత్యంత అనుభవం కలిగిన నాయకులు ఉన్నారని వారిని స్ఫూర్తిగా తీసుకొని యువత రాజకీయాల్లోకి ప్రవేశిస్తున్నారన్నారు. తన ఆహ్వానం మేరకు ఈ విజయోత్సవ సభకు విచ్చేసిన టిడిపి, జనసేన,బిజెపి నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.అలాగే కేక్ కట్ చేసి పంచి పెట్టారు.



## గొల్లపూడి తిరుపతి రావుకు

# తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ఐకాన్ అవార్డు

- దశాబ్ద కాలానికి పైగా సామాజిక సేవలలో క్రియాశీలక పాత్ర
- ఇప్పటికే రెండు అంకెల సంఖ్యలో అందుకున్న పలు అవార్డులు




**మదనపల్లి - సూర్య వాస్తవం, జూన్ 12:** విశ్రాంత బ్యాంకు మేనేజర్, ప్రజా చైతన్య ప్రవంతి ట్రస్ట్ మరియు ది టౌన్ ఎఫెక్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గొల్ల పూడి తిరుపతి రావుకు తెలుగు బుక్ అఫ్ రికార్డ్స్ ఐ కాన్ అవార్డు 2025 వరించింది. 2012 సంవత్సరం నుండి అనేక సమస్య లపైన చేస్తున్న సామాజిక సేవలలో క్రియాశీలక పాత్ర ను టాలెంట్ సెర్చ్ ఫౌండేషన్ గుర్తించి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ఐకాన్ అవార్డ్స్ - 2025 కు ఎంపిక చేసింది. ఈ అవార్డు ను 14వ తేది హైదరాబాద్ అబిడ్స్ లో గల తెలంగాణ సరస్వతా పరిషత్ నందు ప్రదానం చేయనున్నారు. ఇప్పటికె ఈయన రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో వివిధ సంస్థ లు ప్రదానం చేసిన పలు అవార్డులను రెండు అంకెల సంఖ్యలో అందుకున్నారు. దక్షిణ భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన 15 మంది ప్రముఖులను ఎంపిక చేసి వారికి ఐకాన్ అవార్డు 2025 తో టాలెంట్ సెర్చ్ ఫౌండేషన్ సత్కరిస్తోంది.

ఇందులో మదనపల్లి పట్టణానికి చెందిన గొల్లపూడి తిరుపతిరావు ఉన్నారు. ఈయన మదనపల్లి పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి సుదీర్ఘ కాలంగా పోరాడు తున్నారు. అలాగె పచ్చదనం పెంపొందించడం కోసం మరియు ఏపుగా పెరిగిన చెట్లను విచక్షణ రహితంగా కొట్టి వేయడానికి విరుద్ధంగా పోరాడటం తో పాటు సాంస్కృతిక కళలను పది కాలాలపాటు బ్రతికించాలన్న ఆశయంతో సేవలు అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ఐఖాన్ అవార్డు 2025 ను అందుకుంటున్న గొల్లపూడి తిరుపతి రావు ను పలువురు సీనియర్ సిటిజన్స్, పుర ప్రముఖులు టి ఎస్ ఏ కృష్ణ మూర్తి, కె. వెంకట్రమణ, అంజలి ఇందూరి, ప్రజా చైతన్య ప్రవంతి మరియు ది టౌన్ ఎఫెక్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

Truth of News
RNI NO : APTEL/25/A0239
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in



# సుపరిపాలనలో తొలి అడుగు

- ఆంధ్రప్రదేశ్లో ఆగిన అభివృద్ధి తిరిగి ప్రారంభమై నేటితో సంవత్సరం
- మాజీ గ్రంథాలయ చైర్మన్ జిరాయితీ గౌస్ మోద్దిన్

**అనంతపురం క్రైం – సూర్య వాస్తవం, జూన్ 12 :** వైసీపీ ప్రజావ్యతిరేక పాలనకు అంతం పలికి ప్రజలు ప్రజా పాలనకు పట్టం కట్టి నేటితో సంవత్సరం పూర్తి అయ్యిందని మాజీ గ్రంథాలయ ఛైర్మన్ జిరాయితీ గౌస్ మోద్దిన్ తెలిపారు. తెలుగుదేశం నాయకులు నందమూరి అభిమానుల సమక్షంలో గౌస్ మోద్దిన్ తన కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గౌస్ మొహిద్దిన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కాలం గడిచింది. ఈ సంవత్సరంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీల ప్రకారం ఒక్కొక్కటిగా ప్రజలకు లబ్ధిదారులకు అందజేస్తూ ప్రజాసంక్షేమైనా ధ్యేయంగా ముందుకు వెళుతున్నారన్నారు. ఇందులో భాగంగానే పెంచిన పెన్షన్ ను అందిస్తూ ఒకటో తారీఖునే అందరికీ అందేలా చేస్తున్నారన్నారు.

అంతేకాకుండా ఉచిత గ్యాస్ సిలిండర్ పథకంలో భాగంగా సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నారు. ఈ రోజున తల్లికి వందనం పథకాన్ని కూడా తన్నుల ఖాతాలోకి జమ చేశారని గౌస్ మోద్దిన్ హర్షం వ్యక్తం చేశారు. ఇలా సంవత్సరం కాలంలోనే ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన కూటమి ప్రభుత్వం ప్రజా జనరంజక పాలన అందిస్తున్నారని గర్వంగా ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, నందమూరి అభిమానులు జాఫర్, సుధాకర్, రవి, బుల్లె రామకృష్ణ, హరీష్ రెడ్డి, మహేష్, లక్ష్మీ నారాయణ, భాను, మారుతి పాల్గొన్నారు.



# విద్యార్థి మిత్ర కిట్లను పంపిణీ చేసిన గుమ్మనూరు ఈశ్వర్

**పామిడి – సూర్యవాస్తవం, జూన్ 12:** పామిడి, గుత్తి ఇన్‌చార్జి గుమ్మనూరు ఈశ్వర్ పామిడి పట్టణం ఏపీ మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థుల భవిష్యత్ తీర్చిదిద్దే కార్యక్రమంలో భాగంగా గురువారం రోజున పాఠశాల పునః ప్రారంభం రోజున విద్యార్థులకు నాణ్యమైన స్కూల్ యూనిఫామ్, షూస్ అందించారని తెలిపారు. మనకు పండగ రోజు ఎందుకంటే ఇదే రోజున మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ప్రమాణస్వీకారం చేసిన రోజు, అదే విధంగా సూపర్ సిక్స్‌లో భాగంగా ఈరోజు తల్లికి వందనం పథకం కూడా అమలు చేయడం జరిగిందని తెలిపారు. పోయిన ప్రభుత్వంలో ఇంట్లో ఒకరికి మాత్రమే అమ్మఒడి అని రూ.13000 ఇచ్చేవారు ఇప్పుడు మన ముఖ్యమంత్రి ఇంట్లో ఎంతమంది చదివే పిల్లలంటే అంతమందికి 15000 ఇస్తున్నారని తెలిపారు. కాబట్టి విద్యార్థులు అందరు కష్టపడి చదివి అమ్మ నాన్నలకు, అధ్యాపకులకు మంచి పేరు తీసుకుని రావాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం మోడల్ స్కూల్‌లో నూతన క్రికెట్ ప్రాక్టీస్ నెట్‌ను టెంకాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పామిడి పట్టణ, మండలం కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## గుత్తి పట్టణం ఆర్ఎంబి గెస్ట్ హౌస్‌లో

# ఎన్‌డిఏ కూటమి నాయకుల వేడుకలు

**గుత్తి – సూర్య వాస్తవం, జూన్ 12:** గుత్తి పట్టణం ఆర్ఎంబి గెస్ట్ హౌస్‌లో ఎన్‌డిఏ కూటమి నాయకుల 1వ సంవత్సరం వేడుకలు సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు, గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం నేటితో ప్రమాణ స్వీకారం చేసి 1వ సంవత్సరం శుభ సందర్భంగా గుత్తి పట్టణం గుత్తి మండలంలో ఉండే ఎన్‌డిఏ కూటమి నాయకులు కార్యకర్తలు హాజరై కేక్ కటింగ్ చేసి ఒకరికొకరు తిని పించుకుంటూ సంబరాలు చేసుకున్నారు. వారు మాట్లాడుతూ గడిచిన 5వ సంవత్సరాల వైసిపి గవర్నమెంట్‌లో గుంతకల్లు నియోజకవర్గాన్ని ఎటువంటి అభివృద్ధి పనులు చేయలేదు నిన్నటి రోజున మన గుంతకల్లుని యోజవర్గాన్ని శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం గుంతకల్లు నియోజకవర్గం అభివృద్ధి బాటలో నడిపించారు దీనికి నిదర్శనంగా 8 కోట్ల 64లక్షల పనులకు శ్రీకారం చుట్టారు. అదేవిధంగా సైకో ప్రభుత్వాన్ని పారదోలి ఇది మంచి ప్రభుత్వం ఎన్‌డిఏ కూటమిని అధికారం లోకి తీసుకొచ్చిన ఆంధ్రప్ర దేశ్ యావత్తు ప్రజానీకానికి హృ దయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుత్తి మండలం, గుత్తి పట్టణ ఎన్‌డిఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, అనుబంధ కమిటీ సభ్యులు సంబరాలు చేసుకున్నారు.




# సంబరాల్లో కూటమి ప్రభుత్వం



**రాప్తాడు – సూర్య వాస్తవం , జూన్ 12 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న శుభ సంధర్భంగా శుక్రవారం రాప్తాడు మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో తెదేపా, జనసేన, బీజేపీ నాయకులు పెద్ద ఎత్తున హాజరై కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. అలాగే మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల నుంచి తరలి వచ్చిన కార్యకర్తలకు ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పంపుకొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు తెలుగు రైతు గోపాల్ గంగలకుంట రమణ కృష్ణ మహిళా అధ్యక్షురాలు రామాంజినమ్మ మాజీ కన్వీనర్ నారాయణస్వామి మరూరు గోపాల్ సోమర నారాయణస్వామి సర్పంచులు నరేష్ ఉజ్జినప్ప సీనయ్య తిరుపాలు భోగినేపల్లి రాము రామినేపల్లి లక్ష్మన్న కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేగా గుమ్మనూరు ఈశ్వర్ ప్రమాణ స్వీకారం చేసి సంవత్సరం పూర్తి

- కూటమి నాయకులు, కార్యకర్తల సంబరాలు



**పామిడి– సూర్య వాస్తవం, జూన్ 12:** పామిడి పట్టణంలో తెలుగుదేశం ప్రభుత్వం సంవత్సర కాలం పూర్తయిన సందర్భంగా గురువారం రోజున గుంత కల్లు నియోజక వర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు పామిడి, గుత్తి ఇన్చార్జి గమ్మనూరు ఈశ్వర్, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా, గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసి నేటికీ సంవత్సరం పూర్తయిన సందర్భంగా గురువారం రోజున పామిడి పట్టణం ఎన్టీఆర్ విగ్రహం వద్ద కూటమి నాయకులు, కార్యకర్తల మధ్యన కేకును కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పామిడి పట్టణ, మండల కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అంగన్వాడీ పాఠశాలలో

# ఘనంగా అక్షరాభ్యాసం





**పామిడి– సూర్య వాస్తవం, జూన్ 12:** పామిడి పట్టణంలోని పలు అంగన్వాడి పాఠశా లలో చిన్నారుల అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా జరిగింది. విద్య ప్రారంభానికి ముంగిళ్లు కలిగించే ఈ పవిత్రమైన కార్యక్రమంలో తలిదండ్రులు, పాల్గొన్నారు. ఈ కార్యక్రమం గణేశుని పూజతో ప్రారంభమైంది. అనంతరం దీపప్రజ్వలనతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. చిన్నారులు తమ తల్లిదండ్రుల సహకారంతో బియ్యంలో "ఓం నమః శివాయ" అనే మంత్రాన్ని రాసి విద్యారంభం చేశారు. ఉపాధ్యాయులు పిల్లలకు తొలి అక్షరాలను అందిస్తూ సరస్వతి దేవికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కార్యకర్త ప్రేమ కుమారి, శోభారాణి,సుశీల మాట్లాడుతూ"విద్య మన జీవితంలో వెలుగు. పిల్లలు చిన్నప్పటినుంచి అక్షరాల ప్రపంచాన్ని ఆవిష్కరించాలి" అని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రతిరోజూ అంగన్వాడికి పంపించాలని, వారి అభ్యాసాన్ని ప్రోత్సహించాలని సూచించారు. చిన్నారులు తెలివిగా, ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొన్న తీరు అందరినీ ఆకట్టుకుంది. అనంతరం చిన్నారులకు మిఠాయిలు పంపిణీ చేశారు. స్థానిక ప్రజలు ఈ కార్యక్రమాన్ని అభినందించారు.

# బాల్య వివాహాలపై అవగాహన ర్యాలీ



**గుత్తి–సూర్య వాస్తవం, జూన్ 12:** గుత్తిపట్టణంలోని గుత్తి ఆర్ఎస్‌లో రైల్వే స్టేషన్‌లో రైల్వే ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ ఆధ్వర్యంలో రైల్వే హాస్పిటల్ సిబ్బంది చేత రైల్వే హాస్పిటల్ ముందర వీధులలో లింగ వివక్షత, బాల్య వివాహాల నిరోధక చట్టం గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నివారణ చట్టంపై ( పి సి పి ఎన్ డి టి యాక్ట్ )పై, యుక్త వయసు పిల్లల గర్భం ధరించడం నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆడ అయినా... మగ అయినా సమానం. లింగ వివక్షత రూపుమాపుదాం.. బాల్యవివాహాలు నిరోధిస్తాం అనే సూక్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో సి.వెంకటేష్ హెచ్ఈఓ ఆసుపత్రి నర్సింగ్ స్టాప్ ఝాన్సీ రాణి, హరిశంకర్ శ్రీధర్, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీ




**గుత్తి–సూర్య వాస్తవం, జూన్ 12 :** గుత్తి పట్టణంలోని మోడల్ స్కూల్‌లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, అనంతపూర్ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, గుంతకల్ ఎమ్మెల్యే జయరామ్, గుత్తి పామిడి ఇన్చార్జి ఈశ్వర్ ఆదేశాల మేరకు ఏపీ మోడల్ స్కూల్ చైర్మన్ పవన్ కుమా ర్ ఆధ్వర్యం లో విద్యార్థి మిత్ర కిట్లు అందజేశారు. పవన్ కుమార్ యాదవ్ గత ప్రభుత్వంలో వాళ్ళ సొంత పేరుతో జగనన్న కానుకగా అందించే వారిని కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సర్వేపల్లి రాధాకృష్ణ పేరుతో ఈ కిట్లు పంపిణీ చేయడం జరుగుతుందని ఈ కిట్లో యూనిఫామ్ బెల్ట్ నోట్ బుక్స్ పాఠ్యపుస్తకాలు వర్క్ బుక్స్ బ్యాగు, బూట్లు, సాక్సులు, డిక్షనరీ కిట్లు ఉంటాయని తెలిపారు. సర్వేపల్లి రాధాకృష్ణవి విద్యార్థి మిత్ర కిట్లు అనే పథకంతో అందజేశారు. ఒక్కొక్క కిట్టు కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.2279 ఖర్చు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఉషా స్కూల్ సిబ్బంది 9వ వార్డు ఇన్చార్జ్ సుధాకర్, ముఖ్యులు పాల్గొన్నారు.



PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )